జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 6 సంచిక 91 | హైదరాబాద్, జనవరి 25 బుధవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00


# తుది దశకు సచివాలయం పనులు..

## ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి:: తుది దశకు చేరుకున్న తెలంగాణ నూతన సచివాలయం నిర్మాణ పనులను ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం పరిశీలించారు. మధ్యాహ్నం ప్రగతి భవన్ నుంచి కొత్త సెక్రటేరియట్‌కు వెళ్లిన కేసీఆర్.. దాదాపు 2 గంటలకు పైగా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజినీర్లకు, వర్క్ ఏజెన్సీలకు కేసీఆర్ పలు సూచనలు చేశారు. సచివాలయంలోని అన్ని గదులను పరిశీలిస్తూ కలియతిరిగారు కేసీఆర్. సచివాలయంలోని సౌకర్యాలను, తదితర వివరాలను కేసీఆర్‌కు మంత్రి ప్రశాంత్ రెడ్డి వివరించారు. తుది నిర్మాణాలకు వాడుతున్న సిమెంట్ తదితర నాణ్యతా అంశాలపై సీఎం ఆరా తీశారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న వసతులను సీఎం పరిశీలించారు. పార్కింగ్ ఏరియా ను కూడా కేసీఆర్ సందర్శించారు. సిగ్నల్ బూస్టింగ్ సిస్టమ్, ఫైర్ ఫైటింగ్ సిస్టమ్‌ను పరిశీలించారు. ప్రీమియం మార్బుల్, స్టోనింగ్, వుడ్ వర్కులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు సీఎం. గ్రానైట్, మార్బుల్ ఫ్లోరింగ్, లిఫ్టుల పనుల తీరునుకేసీఆర్అడిగి తెలుసుకున్నారు. సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లను పరిశీలించారు. ల్యాండ్ స్కేప్, సివరేజ్, రెడ్ సాండ్ స్టోన్, ఫైర్, ఎలక్ట్రికల్ వర్క్, ఫ్లోర్ పనులపై ఇంజినీర్లు, మంత్రి ప్రశాంత్ రెడ్డికి సీఎం కేసీఆర్ పలు సూచనలు చేశారు. నూతనంగా నిర్మించిన తెలంగాణ సచివాలయ భవన ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైన విషయం విదితమే. ఫిబ్రవరి 17న ఉదయం 11:30 నుంచి 12:30 గంటల మధ్య ముఖ్యమంత్రి కేసీఆర్.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయ భవనాన్ని ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవానికి ముందు వాస్తుపూజ, చండీయాగం, సుదర్శన యాగం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు సీఎం స్టాలిన్, ఝార్కండ్ సీఎం హేమంత్ సోరెన్, బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్, బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్, ఇతర రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు కూడా హాజరుకానున్నారు. సచివాలయం ప్రారంభం తర్వాత పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.

## పార్స్ నేషనల్ కన్వీనర్ శివ భాగ్యారావుతో భేటీ అయిన లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రిస్వామి కురుమ...

బహుజన రాజ్యాధికారం ఒక్క పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితికే సాధ్యం...

బహుజనులను ఏకతాటిపైకి తెస్తున్న శివ భాగ్యారావు బాటలో బహుజనులందరూ నడవాలి...

పిలుపునిచ్చిన తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నర్రి స్వామి కురుమ...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):బడుగు బలహీన వర్గాల బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా సెంట్రల్ గవర్నమెంట్ ఇన్కమ్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ ఉద్యోగానికి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని రాజ్యాధికారం కోసం పనిచేస్తున్న డాక్టర్.శివ భాగ్య రావుని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నర్రి స్వామి కురుమ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల యొక్క జీవితాల్లో వెలుగులు నింపాలంటే బహుజన రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని గ్రహించినటువంటి విద్యావంతులు మేధావి అయిన డాక్టర్ శివ భాగ్య రావు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ద్వారా జనాభాలో ఐదు లక్షల ఉన్నటువంటి ప్రతి కులానికి ఒక ఎమ్మెల్యేని తయారు చేయవలసిన అవసరం ఉందని అంశం పైన చర్చించడం జరిగింది అందులో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో 50 లక్షలకు పైగా కురుమలు ఉంటే ఒక్కరంటే ఒక్కరు కూడా ఎమ్మెల్యే లేకపోవడం విచారకరమని చర్చించారు ఈ సందర్భంగా డాక్టర్ శివ భాగ్య రావు మీ యొక్క కమ్యూనిటీ చైతన్యం పరిచి కనీసం కనీసం పదిమంది ఎమ్మెల్యేలు ఉండే విధంగా కార్యచరణ చేయాలన్నారు అదేవిధంగా ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న బీసీ అభ్యర్థిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా పూలే అంబేద్కర్ రాజాధికార సమితి ప్రతిపాదిస్తుందన్నారు ఇలాంటి ప్రధానమైనటువంటి అంశాలను చర్చించుకోవడం చాలా సంతోషకరం కాబట్టి రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరూ కూడా రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం రావాలంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఈ బి సి ఆర్థికంగా వెనుకబడినటువంటి వారందరూ సంఘటితమై పార్స్ వెంట నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

## నా ఇమేజ్‌ను దెబ్బ తీసేందుకు...

# బిజెపి కోట్లు ఖర్చు పెట్టింది

### దిగ్విజయ్ వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదు : రాహుల్ గాంధీ




ఢిల్లీ: ప్రజాపాలన ప్రతినిధి:సర్జికల్ స్ట్రైక్స్ పై కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ చేసిన వ్యాఖ్యలను రాహుల్ గాంధీ ఖండించారు. ఆయన వ్యాఖ్యలు వ్యక్తిగతమని వాటితో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. భారత సాయుధ బలగాల సామర్థ్యం తమకు తెలుసునన్న రాహుల్.. వాళు ఎలాంటి రుజువులు చూపించాల్సిన అవసరం లేదన్నారు. సైనికుల విధులపై తమకు స్పష్టత ఉందని, రక్షణ దళాల పట్ల తమకు గౌరవం ఉందని రాహుల్ స్పష్టం చేశారు. దిగ్విజయ్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో వివరణ ఇచ్చారు.

## నిందితుల ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

ఢిల్లీ ప్రజాపాలన ప్రతినిధి:లిక్కర్ స్కాం కేసులో ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులోని నిందితుల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. సమీర్ మహేంద్రు నివాసం, దినేష్ అరోరా, విజయ్ నయర్ నివాసం, అమిత్ అరోరా ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జ్ షీట్‌ను విచారణకు స్వీకరించడంపై సీబీఐ కోర్టు ఈనెల 28న నిర్ణయం తీసుకోనుంది. ఈడీ దాఖలు చేసిన 13,567 పేజీల చార్జ్ షీట్?లో ఐదుగురు నిందితులు, ఏడు కంపెనీలపై అభియోగాలు ఉనట్లు ఈడీ తరఫు న్యాయవాది నవీన్ కుమార్ గతంలో కోర్టుకు వివరించారు. ఇందులో రాబిన్ డిస్టిలరీస్ డైరెక్టర్ బోయినపల్లి అభిషేక్, అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి, ఇండో స్పిరిట్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సమీర్ మహేంద్రు, ఆప్ కమ్యూనికేషన్ ఇన్?చార్జ్ విజయ్ నాయర్, బిజినెస్ మెన్ బినోయ్ బాబు, అమిత్ అరోరా పేర్లను ప్రస్తావించినట్లు బెంచ్ దృష్టికి తీసుకెళ్లారు.

## ఆస్కార్ బరిలో తెలుగు పాట ‘నాటు నాటు’




ప్రజాపాలన ప్రతినిధి:సినీరంగంలో అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆస్కార్ అవార్డ్ నామినేషన్స్ విడుదలయ్యాయి. దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన టాలీవుడ్ సంచలన మూవీ ఆర్ఆర్ఆర్ చిత్రం నుంచి ‘నాటు నాటు సాంగ్’ ఎంపికైంది. దాదాపు 22 ఏళ్ల తర్వాత భారతీయ చిత్రానికి నామినేషన్ దక్కింది. ఈ విషయాన్ని ఆర్ఆర్ఆర్ చిత్రబృందం ట్వీట్ చేసింది. ‘సరికొత్త చరిత్ర సృష్టించాం’ అంటూ పోస్ట్ చేసింది. ఒరిజనల్ సాంగ్ విభాగంలో ఆర్ఆర్ఆర్ సాంగ్ నామినేట్ అయింది. తాజాగా ఈ జాబితాను ఆస్కార్ నామినేషన్స్ కమిటీ వెల్లడించింది. ఈ ఏడాది 95వ ఆస్కార్ నామినేషన్స్‌ను ప్రకటించారు. ఈ ఏడాది మార్చి 13న అవార్డుల ప్రదానం జరగనుంది. ఇండియా నుంచి మరో రెండు డాక్యుమెంటరీలకు స్థానం దక్కించుకున్నాయి. షార్ట్ ఫిల్మ్ విభాగంలో డాక్యుమెంటరీ ది ఎలిఫెంట్ విష్పరర్స్, ఆల్ దట్ బ్రీత్స్ ఎంపికయ్యాయి.ఆర్ఆర్ఆర్ లోని నాటు నాటు పాటకు కీరవాణి బాణీలు అందించగా, చంద్రబోస్ సాహిత్యం అందించారు. కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. ఈ పాటకు ప్రేమ్ రక్షిత్ కొరియోగ్రఫీ చేశాడు.

## ఠాగూర్ సినిమాలోని సీన్ ను నిజం చేసిన ట్రీట్మెంట్ రేంజ్ హాస్పిటల్

### చనిపోయిన వ్యక్తికి ట్రీట్‌మెంట్.. బంధువుల ఆందోళన




హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి: :కేపీహెచ్ బీలోని ట్రీట్మెంట్ రేంజ్ హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. చనిపోయిన వ్యక్తికి చికిత్స చేశారంటూ మృతుని బంధువులు హాస్పిటల్ ఎదుట ధర్నాకు దిగారు. మధుసూదన్ అనే వ్యక్తి మూడ్రోజుల క్రితం కడుపునొప్పి రావడంతో ట్రీట్‌మెంట్ రేంజ్ హాస్పిటల్ లో జాయిన్ అయ్యాడు. అయితే అతను రెండ్రోజుల క్రితమే చనిపోయినా డబ్బుల కోసం డాక్టర్లు చికిత్స చేసినట్లు నటించారని బంధువులు ఆరోపించారు. హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆందోళనకు దిగారు. పోలీసులు సైతం హాస్పిటల్ మేనేజ్ మెంట్ కే వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## అల్లరిమూకలను చూసి భయపడకండి.. ప్రతి మహిళా జర్నలిస్టుకు సెల్యూట్: ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ :ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో మహిళలు ఫలానా దుస్తువులు వేసుకోవాలి.. ఫలానా లాగా మాట్లాడాలి, మాట్లడకుడదు అనే దబాయించే అల్లరిమూకలను చూసి భయపడకండి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళా జర్నలిస్టులపై అనేక రకమైన దాడులు జరుగుతున్నాయి, వాటిని తట్టుకుని నిలబడుతున్న ప్రతి జర్నలిస్ట్ మనకు స్ఫూర్తి , వారికి నా సెల్యూట్ అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. అన్ని పార్టీలలోని మహిళా నాయకురాళ్లతో స్నేహం చేయడాన్ని ఇష్టపడతాను అని కవిత తెలిపారు. హైదరాబాద్‌లోని సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాలలో మాస్ కమ్యూనికేషన్ విభాగం ఏర్పాటు చేసిన మీడియా స్పియర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది మహిళా జర్నలిస్టులపై దాడులు, వేధింపులు జరిగాయన్న (మిగతా 2లో..)

## ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాల్జేసిండు : బండి సంజయ్



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి: :అసెంబ్లీ సమావేశాలు, ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఉద్యోగాలు ఇస్తామని మభ్యపెట్టి రాష్ట్ర ప్రజలను కేసీఆర్ మోసం చేస్తున్నారని బండి సంజయ్ మండిపడ్డారు. బీజేపీ పోరాటం వల్లే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి.. టీచర్ల బదిలీలు, ప్రమోషన్లకు ఒకే చెప్పిందని అన్నారు. కేసీఆర్ సర్కారు ఇప్పటికీ టీచర్లకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వడం లేదని, ప్రభుత్వ ఉద్యోగులకు సరైన సమయానికి జీతాలు చెల్లించడం లేదని మండిపడ్డారు. ఉద్యోగులకు బకాయి ఉన్న 3 డీఏలకుగానూ ఒక డీఏ మాత్రమే ఇస్తానని కేసీఆర్ చెబుతున్నారంటూ మండిపడ్డారు. దీనంతటికీ కారణం రాష్ట్రం దివాళ తీయడమేనని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని, ధనిక రాష్ట్రాన్ని అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.5 లక్షలకు కోట్లపైగా అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. (మిగతా 2లో..)


పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)

(A Unit of JAC Regn. No. 1047 of 2016)

Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004

https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా!

జై భీమ్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,పూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5. డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేవరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.

ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.

అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

## విజయపురి కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక



మేడిపల్లి,జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి)ఉప్పల్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికయింది. ఈ మేరకు విజయపురి కాలనీ కమ్యూనిటీ హాల్లో ప్రస్తుత అధ్యక్షులు ప్రనీల్ రెడ్డి అధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి, నూతన కమీటీనీ కాలనీ వాసుల సమక్షంలో ఏకగ్రీవ నిర్ణయం తీసుకొని కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా వరకల భుజేందర్ గౌడ్ ,అధ్యక్షులుగా పెసరకాయల ప్రభాకర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శిగా గోటికె రవీందర్ రెడ్డి ,ఉపాధ్యక్షులుగా ఉమాదేవి,కోశాధికారిగా అరవింద్ గౌడ్ ,సంయుక్త కార్యదర్శిలుగా రఘు, పెండ్యాల సత్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శిగా పాలకూరి మణికంఠ గౌడ్, సలహాదారులుగా మోచా సురేష్ ,కొల్లు బాలరాజ్, కట్ట జనార్దన్ రెడ్డి , ఆవుల జంగా రెడ్డి , దేశం వెంకటేశ్ గౌడ్ , పొట్లూరి గురుమూర్తి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాలనీ సభ్యుల ఆమోదం మేరకే నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కాలనీ సభ్యుల సలహా సూచన మేరకే నూతన కమిటీ పని చేస్తుందని పేర్కొన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన ఈ నూతన కమిటీ కాలనీ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని వెల్లడించారు.

## అల్లరిమూకలను చూసి భయపడకండి.. ప్రతి మహిళా జర్నలిస్టుకు సెల్యూట్: ఎమ్మెల్సీ కవిత

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీ కవిత, మహిళా జర్నలిస్టులను టార్గెట్ చేయడం సులభంగా మారిందన్నారు. ఇటీవల భారతదేశంలోని అనేక మందిపై పెగాసస్ ఉపయోగించారని, అందులో ఎక్కువ మంది మహిళా జర్నలిస్టులే ఉన్నారని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వెలిబుచ్చారు.పాకిస్తాన్ లాంటి దేశాలలో మహిళా జర్నలిస్టులు వార్తలు రాసినందుకు కుటుంబ సభ్యులే పరువు హత్యలు చేసిన సందర్భాలు ఉన్నాయని కవిత తెలిపారు. జర్నలిజం మహిళలకు అనుకున్నంత సులభమైన వృత్తి కాదని, అయితే చిత్తశుద్ధితో పనిచేస్తే ఈ రంగం ద్వారా అనేక మంది మహిళలకు ఉపయోగం ఉంటుందన్నారు. స్వార్థంతో కాకుండా, సమాజం కోసం చిత్తశుద్ధి, నిబద్ధతతో పని చేసినప్పుడే సవాళ్లను ఎదుర్కోగలమని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. తాను అన్ని పార్టీలలోని మహిళా నాయకురాళ్లతో స్నేహం చేయడాన్ని ఇష్టపడతానని, మహిళా జర్నలిస్టులు కూడా ప్రపంచంలోని వివిధ రకాల సంస్థలతో సంబంధాలు కలిగి ఉండాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. మహిళలంతా స్వతహాగా నిర్ణయాలు తీసుకొని ముందుకెళ్లాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. దేశంలో మహిళలు ఇవే ధరించాలి, ఇలాగే మాట్లాడాలి అని చెప్పే దుష్టుల మాటలు పట్టించుకోవద్దన్న కవిత, సరైన నిర్ణయాలు తీసుకొని ఉన్నత స్థానాలను చేరుకోవాలన్నారు. ఈ ఏడాది నుండి సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్‌లో అర్థికంగా వెనుకబడిన పది మంది విద్యార్థినిలకు భారత్ జాగృతి తరుపున 'కేసీఆర్ స్కాలర్‌షిప్' అందిస్తామని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. బతుకమ్మ, భారతదేశం, ఓటు హక్కు అంశాలపై మూడు సినిమాలు రూపొందించాలని విద్యార్థిలను ఎమ్మెల్సీ కవిత కోరారు.

## ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాల్జేసిండు : బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

**ప్రతి కుటుంబంపై రూ.6 లక్షల అప్పు**

ప్రతి ఏటా కేవలం మద్యం అమ్మకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.40 వేల కోట్ల ఆదాయం వస్తోందని, తెలంగాణ రాకముందు అది కేవలం రూ.10వేల కోట్లు మాత్రమేనని బండి చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం నుంచి సర్కారుకు దాదాపు రూ.50 వేల ఆదాయం సమకూరుతోందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అప్పుల వల్ల ప్రతి కుటుంబంపై రూ.6 లక్షల అప్పు ఉందని ఇప్పుడు వాటిని తీర్చే పరిస్థితి కూడా లేదని వాపోయారు. రాష్ట్రానికి తండ్రి పాత్ర పోషించాల్సిన సీఎం కేసీఆర్ అప్పుల మీద అప్పులు చేసి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని, మరోసారి అధికారం ఇస్తే మళ్లీ రూ.5 లక్షల కోట్ల అప్పు చేస్తారని మండిపడ్డారు. కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుపై లక్ష కోట్లు అప్పు చేసిండు. ఇంకా రూ.4 లక్షల కోట్ల అప్పు దేని కోసం చేశారు..?' అని బండి సంజయ్ ప్రశ్నించారు.

**ఇండియాను పొగడొద్దు : బండి సంజయ్**

'ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ దేశాన్ని పొగిడినా ఆ దేశం పరిస్థితి చిన్నాభిన్నమవుతోందని బండి సంజయ్ సెటైర్ వేశారు. శ్రీలంక, పాకిస్తాన్ లో ఏ మాత్రం పరిస్థితులు బాగోలేవని, పొరుగుదేశంలో పిండి కోసం ప్రజలు కొట్లాడుకునే పరిస్థితి ఉందన్నారు. అందుకే కేసీఆర్ భారతదేశాన్ని ఎప్పుడు పొగడొద్దని జనం కోరుకుంటున్నారని బండి సంజయ్ అన్నారు.

## బెంగుళూరులో కరెన్సీ వాన.. ఎగబడ్డ జనం

బెంగుళూరులో నోట్ల వర్షం కురిసింది. కేఆర్ మార్కెట్ ప్రాంతంలో కరెన్సీ వాన పడింది. ఒక్కసారిగా నోట్ల వర్షం కురవడంతో జనం ఎగబడ్డారు. ఓ గుర్తుతెలియని వ్యక్తి బ్రిడ్జిపై నుంచి రూ.10 నోట్లను వెదజల్లాడు. దీంతో జనం నోట్లను పట్టుకునేందుకు గుమిగూడారు. దీంతో స్థానికంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కేఆర్ మార్కెట్ వద్ద సిర్సి సర్కిల్ ఫ్లై ఓవర్ పైనుంచి ఓ వ్యక్తి రూ. 10 నోట్లను ప్రజలపైకి విసిరేశాడు. ఆ నోట్లను అందుకునేందుకు కింద ఉన్న జనం పోటీలు పడ్డారు. బ్రిడ్జిపై అయితే వాహనాలు ఆపి మరీ డబ్బును ఇవ్వాలని వేడుకున్నారు. నోట్లు విసిరిన వ్యక్తి సూటుబూటు ధరించి మెడలో ఓ గోడ గడియారాన్ని తగిలించుకున్నాడు. చేతిలో సంచి పట్టుకుని రూ. 10 నోట్లను వెదజల్లాడు. ఆ వ్యక్తి నోట్లు విసిరేస్తుంటే కొందరు వీడియోలు తీశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ఏజెన్సీ దళితుల సమస్యలపై మరోసారి మాట్లాడండి

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**



గోదావరిఖని , జనవరి 24, ప్రజాపాలన: ఏజెన్సీ దళితుల సమస్యల పై పార్లమెంట్ లో మాట్లాడాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ పెద్దపల్లి ఎంపీ డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేత ను కోరారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ లోని పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు హాజరైన ఎంపీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అదేవిధంగా పలు ఏజెన్సీ దళితుల సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాతల, తండ్రుల కాలం నుండి ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న దళితులకు భూమిపై హక్కు లేదని, సాగు భూములకు, పోడు భూములకు హక్కు పత్రాలు లేవని ఆవేదన వ్యక్తంచేశారు. తద్వారా ప్రభుత్వాలు ప్రవేశపెట్టే రైతు బీమా రైతుబంధు మొదలైన సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. రాజకీయ రిజర్వేషన్ లేక కనీసం సర్పంచ్ అయ్యే అవకాశం కూడా లేదని తెలిపారు. ఇక్కడి విద్యార్థినీ విద్యార్థులకు డిగ్రీలు , పీజీలు చదివిన కూడా 2000 సంవత్సరంలో వచ్చిన జీవో 3 తో స్థానిక ఉద్యోగ నియమాకాల్లో అవకాశాలు లేకుండా నిరుద్యోగులుగా ఉన్నారన్నారు. ఈ 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఏజెన్సీ దళితులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఏ రంగంలో చూసిన అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన చెందారు..ఏజెన్సీ దళితుల అభివృద్ధి జరగాలంటే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి కొంత బడ్జెట్ కేటాయించాలని, దళిత వాడలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని కోరారు. ఏజెన్సీ దళితులను ఏజెన్సీ వాసులకు గుర్తించి ఎస్టీలతోపాటు సమాన హక్కులు కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు జీవో త్రీ రద్దు తీర్పును పకడ్బందీగా అమలు చేస్తూ ఏజెన్సీ ఉద్యోగ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే కోరుగంటి చందర్, 3వ డివిజన్ కార్పొరేషన్ కుమ్మరి శ్రీనివాస్,మేడిపల్లి గ్రామ నేతకాని మహిళలు తదితరులు ఉన్నారు.

## మోమిన్ పేట్ మండలంలో బిజెపికి బీటలు



వికారాబాద్ బ్యూరో 24 జనవరి ప్రజా పాలన : వికారాబాద్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేయాలన్న లక్ష్యానికి ఆదిలోనే హంసపాదు ఎదురయ్యింది. మోమిన్పేట్ మండల పరిధిలోని బిజెపి పార్టీ ప్రధాన పదవులు నిర్వహిస్తున్న యువ నాయకులు ఒక్కొక్కరు తప్పుకుంటున్నారు. ముందుగా వెల్చాల్ గ్రామ సర్పంచ్ కుమారుడు మధుసూదన్ రెడ్డి బీజేవైఎం జనరల్ సెక్రెటరీ డాకూరి సాయిరాం రెడ్డి వికారాబాద్ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ రాజీనామా బాట పట్టారు. ఓటు హక్కు వచ్చినప్పటి నుండి బిజెపి పార్టీకి ఓటు వేస్తూ ఇచ్చిన పదవులకు న్యాయం చేస్తూ వచ్చిన నాయకులకు బిజెపి జిల్లా నాయకత్వం మొండి చేయి చూపింది. మోమిన్ పెట్ మండలంలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు కష్టపడుతూ కష్టపడుతూ వచ్చిన కార్యకర్తలను చిన్నచూపు చూస్తున్నారు. పార్టీ జెండాను భుజస్కందాలపై మోస్తూ పార్టీ ప్రతిష్ట కొరకు కృషి చేసిన వారికి నిరాశ ఎదురైంది. కొత్తగా వచ్చినవారు పట్టించుకోవడంలేదని ఆవేదన చెంది బిజెపి పార్టీకి మండల బీజేవైఎం జనరల్ సెక్రెటరీ, వికారాబాద్ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ అన్ని పదవులకు రాజీనామా చేస్తున్నట్లు టేకులపల్లి గ్రామానికి చెందిన డాకూరి సాయిరాం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా మోమిన్ పేట మండలంలో బిజెపి పార్టీకి కృషి చేస్తూ అందర్నీ కలుపుకొని ముందుకు కొనసాగామని తెలిపారు. మండలంలో బిజెపి పార్టీకి కష్టపడుతున్న వారిని పక్కనపెట్టి కొత్తవారిని ఆయా పదవులలో నియమించడంతో అసంతృప్తి రాజుకుంది. పార్టీకి తను చేసిన సేవలను మాజీమంత్రి చంద్రశేఖర్, వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సదానంద రెడ్డి లు మేము సేవలను ఎప్పుడూ గుర్తించలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందువల్లనే స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు డాకూరి సాయిరాంరెడ్డి తెలిపారు. తదుపరి రాజకీయపయనం ఎటు అనేది స్నేహితులతో కార్యకర్తలతో చర్చించిన అనంతరం నిర్ణయిస్తామని తెలిపారు. అభిమానులు తెలిపిన ప్రకారం టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపారు.

## ఓ విజ్ఞప్తి

అన్ని పార్టీల్లాగే మన దేశంలో కమ్యూనిస్టు పార్టీలు కూడా ఉన్నాయి. ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. ఈ మధ్య బలహీన పడ్డాయి. లీడర్లు తప్ప కేడర్లు, జనం లేని పార్టీలుగా ఓట్లు తెచ్చుకోలేని పార్టీలుగా పేరు తెచ్చుకున్నాయి. టీడీపీని గెలిపించి తాము తోక పార్టీలని పేరు పోయామని బాధ పడుతున్నారు. కార్మికుల పేరు చెప్పుకునే ఈ కమ్యూనిస్టు పార్టీల్లో నాయకత్వం కార్మికులు కాదు. వారు చెలాయించేది కార్మికుల నియంతృత్వమూ కాదు. కార్మికుల పేరు చెప్పి అధికారం చెలాయించేది , పాలసీలు నిర్ణయించేది అగ్రకులాలు, పెటీ బూర్జువాలు, పురుషాధిపత్య వాదులు , ధనిక రైతులు , మధ్య తరగతి, బూర్జువాలు. వీరు కార్మికులను కార్మికులుగానే ఉంచుతారు. వారు ఏ పోరాటాలు చేసినా కార్మికులను యజమానులు గా మార్చిన చరిత్ర లేదు. యజమానులు గా ఎదగాలని నైపుణ్యాల శిక్షణ ఇచ్చింది లేదు. కార్మికులను కార్మికులుగానే ఉంచారు. . కమ్యూనిస్టు పార్టీ పేరిట నాయకులేయజమానులవుతారు తప్ప కార్మికులు కారు. అధికారం లోకి వచ్చాక అందరూ నియంతలే. కొందరు ప్రజలను మెప్పించే నియంతలు. పేరుకు ప్రజాస్వామ్యం. నియంతృత్వం కావాలని చెప్తూ ప్రజాస్వామ్యం ఆచరించే కమ్యూనిస్టులను చూస్తే జనానికి భయం. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ నియంతృత్వాన్ని ఆచరించే వాళ్లను జనం నమ్ముతున్నారు. ఓట్లేస్తున్నారు. అందువల్ల కమ్యూనిస్టులు తమ భాష మార్చు కోవాలి. భయ పెట్టే పుస్తకాల భాష వదిలేసి ప్రజల హృదయాలను గెలుచుకునే భాష నేర్చు కోవాలి. కార్మివర్గ నియంతృత్వం , ఏక పార్టీ వ్యవస్థ అనే రెండు వదిలేసి ప్రజలను కొత్త భాషతో చైతన్య పరిచి ఓట్లు గెలుచుకోవడం అవసరం. అధికారం లోకి వచ్చాక ఎలాగూ అందరూ నియంతలే .. ప్రత్యేకంగా చెప్పి భయం పెట్టి ప్రజలకు దూరం కావడం దేనికి? కమ్యూనిస్టు పార్టీలు అన్ని పార్టీల వలెనే తమ నిర్మాణాలను బహునాయకత్వంలోకి మార్చు కోవాలి. అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, మొదలైన నిర్మాణం చేపట్టాలి. జనాభా ప్రాతిపదికన పార్టీలో కేంద్ర కమిటీ నుండి కింది దాక జనాభా ప్రాతిపదికన బీసీ ఎస్సీ ఎస్టీలు 70 శాతం ఉండాలి. శీసన సభ, లోక్ సభ ఎన్నికల్లో పోటీచేసిన వారే నాయకత్వంలో ఉండాలి. దొడ్డి దారిన రాజ్యసభ, యం ఎల్ సీ అయ్యే వారు పార్టీ నాయకత్వం చేపట్టకుండా చూసుకోవాలి. బీసీ ఎస్సీ ఎస్టీలకు మద్దతు ఇవ్వాలి. ఇతర పార్టీలకు మద్దతు ఇవ్వాల్సి వేస్తే బీసీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు మాత్రమే మద్దతు ఇచ్చి తాము ప్రజల పక్షం అని నిరూపించుకోవాలి. సైద్ధాంతికంగా తాము శతాబ్దాలుగా శ్రామిక వర్గాలైన మెజారిటీ ప్రజలను బీసీ ఎస్సీ ఎస్టీల పక్షాన ఉంటామని అవగాహనను మార్చు కోవాలి. అపుడు కమ్యూనిస్టు పార్టీలు ఎందుకు గెలువవో ప్రజలు చూసుకుంటారు. అగ్రకుల పార్టీలతో జతకట్టి అగ్రకులాల వారిని గెలిపిస్తే ప్రజలకు అన్నీఅర్థమవుతూనే ఉన్నాయి.ఇప్పటిలాగే ఉంటే ఇప్పటిలాగే ఇలాగే ఉండిపోతారు అని గమనించాలని విజ్ఞప్తి .

**బి ఎస్ రాములు**
**తెలంగాణ ఉద్యమకారులు**
**బీసీ కమిషన్ మాజీ చైర్మెన్**

# రెజ్లింగ్ వివాదం సర్దుమణిగినట్టేనా..?



దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన రెజ్లింగ్ సమాఖ్య వివాదంపై విచారణ కోసం కేంద్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. భారత బాక్సింగ్ దిగ్గజం మేరీకోమ్ నేతృత్వంలో విచారణ కమిటీని ప్రభుత్వం నియమించింది. మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురి చేశాడని రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌పై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో రెజ్లింగ్ సమాఖ్య కార్యవర్గాన్ని వెంటనే రద్దు చేయాలని, అధ్యక్షుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, భజరంగ్ పునియా, సాక్షి మలిక్ తదితరులు మూడు రోజుల పాటు ధర్నా చేయడం దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. కేంద్ర క్రీడల మంత్రి జోక్యం చేసుకుని ఈ ఆందోళనను విరమింప చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ చేపడుతామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే మేరీకోమ్ నేతృత్వంలో విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. మేరీకోమ్‌తో పాటు యోగేశ్వర్ దత్, సహదేవ్ యాదవ్, అలక్‌నంద అశోక్, డోలా బెనర్జీ తదితరులు సభ్యులుగా ఉన్నారు. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా రెజ్లర్ల బృందం తిరుగుబాటు చేసింది. డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్‌పై ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతక విజేత, ఒలింపియన్ వినేశ్ ఫోగాట్ లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. లక్నోలోని నేషనల్ క్యాంప్ లో పలువురు కోచ్ లు మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించారని వినేశ్ ఫొగాట్ ఆరోపించారు. బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్నారు. వినేశ్ ఫొగాట్‌తో పాటు బజరంగ్ పునియా, సాక్షి మాలిక్ సహా 30 మంది రెజ్లర్లు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. వీరంతా ప్రధాని నరేంద్ర మోడీని కలవాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ఆరోపణలను డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ ఖండించారు.రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని వినేశ్ ఫొగాట్ సహా రెజ్లర్లు ఆరోపించారు. ఈ ఆరోపణలపై చర్యలు తీసుకునే వరకు జంతర్ మంతర్ వద్ద ధర్నా కొనసాగించాలని రెజ్లర్లు నిర్ణయించారు. బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్ వంటి ప్రముఖులతో కూడిన 30 మంది రెజ్లర్లు ఈ ఆందోళనలో పాల్గొంటున్నారు. డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ సింగ్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇస్తే కలిసి ఆధారాలు సమర్పిస్తామని విజ్ఞప్తి చేశారు. తనపై వచ్చిన ఆరోపణలను బీజేపీ ఎంపీ, డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ఖండించారు. తనపై వచ్చిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని, ఏ అథ్లెట్‌ను తను వేధించలేదన్నారు. ఆరోపణలు రుజువైతే తాను ఉరి వేసుకుంటానని చెప్పారు. తనపై కుట్ర జరుగుతోందని, అయితే తాను విచారణకు సిద్ధమన్నారు. తాము పారదర్శకమైన వ్యవస్థను ఏర్పాటు చేశామని, ఒలింపిక్ విజేత రెజ్లర్లు ట్రయల్స్ ను కోరుకోవడం లేదన్నారు. 97 శాతం మంది క్రీడాకారులు ఫెడరేషన్ వద్దే ఉన్నారన్నారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులతో కమిటీ వేస్తామని అన్నారు. ప్రభుత్వం అనుకుంటే ఎలాంటి విచారణకు అయినా సిద్ధమని ప్రకటించారు. బ్రిజ్ భూషణ్ రెజ్లర్లను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నారని ఒలింపియన్ వినేశ్ ఫోగట్ ఆరోపించారు. లక్నోలో జరిగిన జాతీయ శిబిరంలో బ్రిజ్ భూషణ్ శరణ్ మహిళా రెజ్లర్లను లైంగికంగా వాడుకున్నారని ఆరోపించారు. డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడి ఆదేశాల మేరకు మహిళలా రెజ్లర్లను కొందరు ఆశ్రయిస్తున్నారు. బ్రిజ్ భూషణ్ కు లక్నోలో ఇల్లు ఉందని, అందుకే ఆయన అక్కడ శిబిరాలు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. తద్వారా అమ్మాయిలను సులభంగా లోబరుచుకోవచ్చని వారి ప్లాన్ అని ఆరోపించారు. మహిళా రెజ్లర్ల వ్యక్తిగత జీవితంలో డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు జోక్యం చేసుకుంటున్నారని వినేశ్ ఆరోపించారు.యూపీలోని కైజర్ గంజ్ బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా ఉన్నారు. బ్రిజ్ భూషణ్ 6 సార్లు లోక్ సభకు ఎన్నికయ్యారు. బ్రిజ్ భూషణ్ శరణ్ 2011 నుంచి రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా ఉన్నారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. దీనికి నిరసనగా జంతర్ మంతర్ వద్ద ధర్నా కొనసాగుతోంది. ప్రధాని మోదీని కలిసి ఆరోపణలకు సంబంధించిన అన్ని ఆధారాలను అందజేస్తామని క్రీడాకారులు చెబుతున్నారు. ఈ ఆరోపణలు వెలుగులోకి రావడంతో క్రీడా మంత్రిత్వ శాఖ రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసుపై 72 గంటల్లోగా సమాధానం ఇవ్వాలని క్రీడా మంత్రిత్వ శాఖ ఆదేశించింది. అంతే కాదు సమాధానం రాకపోతే కఠిన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించింది. ఈ వివాదం కారణంగా యూపీలో మహిళల

## ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం అందజేత



జన్నారం, జనవరి 24, ప్రజాపాలన: మండలంలోని కవ్వాల్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు మురిమడుగు ఉటూకురి శ్రీనివాస్ రెడ్డి పదివేల రూపాయలు విరాళం అందజేశారు. కవ్వాల్ ఛత్రపతి శివాజీ సభ్యులు విరాళం అందజేశానికి ఆయనను శాలువాతో సత్కరించారు. అదేవిధంగా బిజెపి జన్నారం మండల్ ప్రధాన కార్యదర్శి వంగపల్లి శ్రీనివాస్ ఐదు వేల రూపాయలు చత్రపతి శివాజీ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు. రాతలు ఎవరైనా ఉంటే విగ్రహ ప్రతిష్టాపన కొరకు విరాళం అందజేయాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాగుల సూర్యం, దండవేణి శ్రీధర్, బుర్ర గడ్డ జగన్, గంగాధర్, మండల బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండల సోషల్ మీడియ కోఆర్డినేటర్ గా ఏర్పుల ప్రవీణ్ నియామకం



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 24ప్రజాపాలన ప్రతినిధి:కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం సోషల్ మీడియ కోర్డినేటర్ గా అనాజ్ పూర్ గ్రామానికి చెందిన ఏర్పుల ప్రవీణ్ కుమార్ ని నియమిస్తున్నట్లు రాష్ట్ర కోఆర్డినేటర్ పెట్టేం నవీన్ తెలియచేసారు.. అందుకు సంబంధించిన నియామకపత్రాన్ని మంగళవారం ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ టీపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి అందచేశారు..బీజేపీ తెరాస ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను ప్రజలకు అందించాలని చెప్పారు.. పార్టీ చేపట్టిన కార్యక్రమాలను సామజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేయాలని చెప్పారు.ఈ సందర్బంగా ఏర్పుల ప్రవీణ్ మాట్లాడుతూ తనకు సహకరించిన టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి గారికి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి గారికి,స్థానిక ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్,జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ గౌడ్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవి నాయి బ్రహ్మణ్ గారికి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## ఈ నెల 27న నిధి ఆప్కే నికత్-2.0 అవగాహన శిబిరం

మంచిర్యాల బ్యూరో, జనవరి 24, ప్రజాపాలన :ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పరిధిలోని అన్ని జిల్లాలలో ఈ నెల 27వ తేదీ ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 5.45 గంటల వరకు ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ, ప్రాంతీయ కార్యాలయం-కరీంనగర్ ఆధ్వర్యంలో నిధి ఆప్కే నికత్-2.0 (పి.ఎఫ్. మీ ముంగిట) జిల్లా అవగాహన శిబిరం, ఔట్రీచ్ ప్రోగ్రాము నిర్వహించడం జరుగుతుందని ప్రాంతీయ పి.ఎఫ్. కమీషనర్-2 , ఓ.ఐ.సి. సెల్వత్కర్ థానయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం, పెద్దపల్లి జిల్లాలో ఎన్.టి.పి.సి.లోని ఎంప్లాయిస్ డెవలప్మెంట్ సెంటర్ మిలీనియం హాల్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరం, జగిత్యాల జిల్లాలో జగిత్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్ లోని ఎల్లాగౌడ్ ట పద్మశాలి భవన్, మంచిర్యాల జిల్లాలో మంచిర్యాల పట్టణంలోని సురభి హెూటల్, నిర్మల్ జిల్లాలో నిర్మల్ లోని మయూరి హెూటల్ మినీ ఫంక్షన్ హాల్లలో ఒకేసారి అవగాహన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సభ్యులు, ట్రేడ్ యూనియన్లు, యజమానుల సంఘాలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ శిబిరానికి హాజరు కావాలని తెలిపారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే క్రిమినల్ చర్యలు



మంచిర్యాల బ్యూరో, జనవరి 24, ప్రజాపాలన :పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్న బియ్యం అక్రమ రవాణా పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం రవీంద్రఖని రైల్వేస్టేషన్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించి అక్రమంగా తరలించేందుకు ప్లాస్టిక్ బస్తాలలో సిద్ధంగా ఉన్న దాదాపు 20 క్వింటాళ్ళ ప్రజాపంపిణీ వ్యవస్థ బియ్యంను స్వాధీనపర్చుకొని మంచిర్యాల ఎం.ఎల్.ఎస్. పాయింట్లో భద్రపరిచి తదుపరి చర్యలకై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో అక్రమదారులు దుర్భాషలాడుతూ అధికారులపై రాళ్ళతో దాడికి పాల్పడగా అక్రమదారులను గుర్తించి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని తహశిల్దార్ను ఆదేశించారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం వ్యాపారం చేయకూడదని, అక్రమ రవాణాకు పాల్పడకూడదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీ లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పరిటాల 18వ వర్ధంతి వేడుకలు



మధిర జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు మాజీ మంత్రివర్యులు స్వర్గీయ పరిటాల రవీంద్రవర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ లివానిరెడ్డి రామనాథం ముఖ్యఅతిథిగా పాల్గొని, పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలాలఉన్న పరిటాల ఎన్టీఆర్ పార్టీ లో చేరి రాయలసీమలో తన ప్రజ్ఞా పాటవాలతో ధైర్య సాహసాలతో అక్కడి ఫాక్షన్ రాజకీయాలకు ఎదురొడ్డినిలిచి పేద బడుగు బలహీన వర్గాలకు వ్యవసాయ కార్మికులకు రైతులకు మహిళలకుఅండగావుంది ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు ఎంతోమంది పేద జంటలకు వివాహాలు జరిపించేవాడని పలువిధాలగా సహాయం చేసేవారని తెలిపారు ఈ క్రమంలో గుండాల వలన తనకు ప్రాణహాని ఉందని తెలుసికుడా ప్రజలను కాపాడేవారు పరిటాల రవి టీడీపీ పార్టీ ఆఫిసులో మీటింగ్ లో ఉండగా అప్పటి పృభుత్వం అండజూసు కొని కాల్పులు జరిపి హంతకులు పరిటాలను హత్య గావించటం ప్రజలు ఇప్పటికి మరచిపోలేదని వారు తెలిపారు వీరుడు ఎప్పటికి మరణించడని అని అన్నారు వారి మరణం పార్టీకి తీరని లోటుఅని వారి సతీమణి పరిటాల సునీత వారి కుమారుడు పరిటాల రామ్ టీడీపీలో వుంటూ ఆలోటును కనపడకుండా వారి వారి రాజకీయ సేవలద్వారా శ్రమిస్తున్నారని రామనాథం అన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చేకూరు శేఖర్ బాబు, టౌన్ పార్టీ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, రూరల్ మండల అధ్యక్షుడు మారనీడు పుల్లారావు, పట్టణ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, దేవ భక్తుని వెంకట్ కాశీరావు సట్టు వెంకటేశ్వరులు చెన్నం స్వామి తదితరులు పాల్గొని పరిటాల చిత్రపటానికి నివాళులు అర్పించి పరిటాలను అందరూ స్మరిం చుకున్నారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అదే పరిటాలను అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.

## అన్నప్రసన్న కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధురై జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో లిఆళ్ళ శంకర్రావులి మనవరాలి అన్న ప్రసన్న కార్యక్రమం పెనుగంచిపోలు గ్రామంలో జరిగింది.. ఈ యొక్క కార్యక్రమానికి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్లి మరియు మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి ప్రముఖ న్యాయవాది కాంగ్రెస్ నాయకులు లివాసంశెట్టి కోటేశ్వరరావులి సైదల్లిపురం గ్రామ సర్పంచ్ లిపులి బండ్ల చిట్టిబాబులి కాంగ్రెస్ సీనియర్ నాయకులు లికర్నాటి రామారావు, పత్తిపరపు సంగయ్య, ఆదిమూలం శ్రీనివాసరావు, మాగం ప్రసాద్లి మొదలగువారు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర గాయత్రి రవి జన్మదిన వేడుకలు



మధిర ఎరుపాలెం మండలం ఎర్రుపాలెం బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నందు రాజ్యసభ సభ్యులు పెద్దలు వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి గ్రానైట్ రవి ) జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక టిఆర్ఎస్ పార్టీ నందు మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీ చావా రామకృష్ణ మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ మొగిలి అప్పారావు , సర్వర్ పురుషోత్తం రాజుగారు, యువజన అధ్యక్షుడు కొండెపాటి సాంబశివరావు వారి ఆధ్వర్యంలో, చేతుల మీదుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవకుడు మంచి మనిషి అనేక సేవా కార్యక్రమాలు ముందుండి తన వంతు తను ఆర్థిక సాయం చేస్తూ ప్రజల మందలను పొందిన వ్యక్తిని వారికి జన్మదిన వేడుకలు ఇలాంటి ఎన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని వారికి భగవంతుడు హాయ్ సాయి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మండల కమిటీ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు పెద్ద గోపవరం ఎంపీటీసీ సగ్గుర్తి బాబు ఎర్రుపాలెం మాజీ సర్పంచ్ గుర్రాల పుల్లారెడ్డి మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి గౌరవ పెద్దలు తక్కెళ్ళపాటి వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ చైర్మన్ శ్రీపాల శెట్టి తిరుపతిరావు శఖునవీడు మాజీ సర్పంచ్ కామిశెట్టి పవన్ కుమార్ ఎస్సీసెల్ ఇపనూరు భాస్కర్ కత్తి రవి మహిళా సభ్యురాలు సరోజినీ బుడిగెల్లి ప్రకాష్ దేవరకొండ చిరంజీవి కో ఆప్షన్ సభ్యులు షేక్ బాబు షా తదితర ముఖ్య నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు

## రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ గాయత్రి రవిచంద్ర పుట్టినరోజు శుభాకాంక్షలు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు వారుఈ సందర్భంగా మాట్లాడుతూగాప్రజలమనిషి ప్రజాసేవలో ఆర్థిక సాయం చేస్తూబిఆర్ఎస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూరీ అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆయనకు నిండ్ను నూరేళ్ళు ఆయుష్ ఆరోగ్యంతో ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నోచేసుకోవాలిన్ని మనసారా కోరుకుంటూ వారికి అభినందనల్ను శుభాకాంక్షలు తెలిపారు

## రక్తదానం చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సమ్మయ్య



శంకరపట్నం జనవరి 24 ప్రజాపాలన రిపోర్టర్:కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం లోని శంకరపట్నం మండల జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి జన్మదిన%శీ% పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో శంకరపట్నం ప్రెస్ క్లబ్ (ఐ జే యూ) అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ దండు సమ్మయ్య రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. మానవతావాది సేవా భావం కలిగిన సీనియర్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దండు సమ్మయ్య తన జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదానం చేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గంట మహిపాల్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి , ఎంపిటిసి ల పోరం మండల అధ్యక్షుడు పెద్ది శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ పులి కోట రమేష్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, సర్పంచులు రాజయ్య, భద్రయ్య, వెంకటరమణారెడ్డి ,సంపత్, సర్పంచులు, ఎంపిటిసిలు, ఐజేయు జిల్లా ఈసీ మెంబర్ గాజుల స్వామి మండల జర్నలిస్టులు, రవీందర్, అర్జున్ ,సత్యం, నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




మీరు ఇల్లు / స్థలం కొనాలనుకుంటున్నారా...
లేదా అమ్మాలనుకుంటున్నారా?
అయితే ....
ఈ ప్రకటన మీకోసమే
సంప్రదించండి
8886911944



"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 25, జనవరి 2023

## మా ఆదివాసులకు మద్దతుగా మాట్లాడండి!

హైదరాబాద్ నగరానికి వచ్చిన మీకు, వందేళ్లు పూర్తిచేసుకున్న చారిత్రక ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులుగా స్వాగతం పలుకుతున్నాం. 'చే గువేరా' వారసత్వాన్ని కొనసాగిస్తున్న మీ స్ఫూర్తి ఆదర్శనీయం. ఈ క్రమంలో ఇండియాలోని ప్రధాన నగరాల్లోని విద్యార్థులతో మీరు చేస్తున్న సంభాషణలను మేము గమనిస్తున్నాం. సామ్రాజ్యవాద అమెరికాకు 90 మైళ్ల దూరంలో ఉన్నా అలుపెరగని మీ పోరాట పటిమ, సామ్యవాద దేశంగా క్యూబాను ముందుకు తీసుకుపోతున్న మీ తెగువ ఈ దేశ పౌరులుగా మాకు సదా స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా 'చే'తో మా యూనివర్సిటీ విద్యార్థులకు ఉన్న అనుబంధాన్ని మీకు గుర్తుచేయాలని అనుకుంటున్నాం. కామ్రేడ్స్, ప్రపంచంలోని యువతకు రోల్ మోడల్‌గా, ఐకాన్‌గా ఉన్న 'చే' గురించి మా యూనివర్సిటీ విద్యార్థులకు ఆరు దశాబ్దాల క్రితమే తెలుసంటే ఆశ్చర్యపోతారేమో. ఎక్కడో లాటిన్ అమెరికా ఖండంలోని అతిచిన్న దేశమైన క్యూబాలోని విప్లవ పోరాటం, ఆ పోరాటంలోని 'చే' తెగువ ఇక్కడి విద్యార్థులను 70వ దశకంలోనే ఆకట్టుకుంది. ఇక్కడే మీకు ఇంకో విషయం కూడా గుర్తుకు చేయాలి. 70వ దశకంలో మా యూనివర్సిటీలో అణుభౌతిక శాస్త్రంలో పరిశోధన చేస్తున్న జార్జిరెడ్డి అనే ఓ విద్యార్థి 'చే' రచించిన 'గెరిల్లా వార్‌పేర్' పుస్తకం చదివి ఉత్తేజం పొందాడు. 'చే'లా తోటి మిత్రులను సంఘటితపరిచి పీడిత ప్రజల విముక్తి కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నాడు. చే గువేరాలోని ధైర్యం, తెగువా పుణికి పుచ్చుకున్నట్లుగా, బతికింది కొద్ది కాలమే అయినా, విద్యార్థులను ఐక్యం చేసి పోరాటం నిర్వహించాడు. ప్రపంచ యువతకు 'చే' ఎలా స్ఫూర్తివంతమో ఈ ప్రాంత విద్యార్థులలో జార్జిరెడ్డి కూడా అంతటి స్ఫూర్తిని నింపాడు. మేము అతనిలో ఓ చేగువేరాను చూసుకున్నాం. ఇక్కడి ఉద్యమం అతడిని 'హైదరాబాద్ చే గువేరా' అని పిలుచుకుంది. ఒక రకంగా ఆ జార్జిరెడ్డి ద్వారానే మేము 'చే' గువేరాను అర్థం చేసుకున్నామని చెప్పవచ్చు.కామ్రేడ్ అల్కైదా, ఎస్తిఫినా.. మీ పర్యటన ఫాసిజం విజృంభిస్తున్న సమయంలో కొనసాగుతున్నది. యూరప్, మధ్య ఆసియాలో యుద్ధోన్మాదం పేట్రేగిపోతున్న వేళ మీరు ఈ దేశంలో అడుగుపెట్టారు. కానీ మీరు గమనించని ఇంకో విషయాన్ని మీకు ఈ సందర్భంగా గుర్తుచేయాలనుకుంటున్నాం. సరిగ్గా మీరు ఇండియాలో అడుగుపెట్టిన సమయంలో, ఘనత వహించిన ఈ దేశ ప్రభుత్వం, బహుళజాతి కంపెనీలకు ఈ దేశ వనరులను తాకట్టుపెట్టేందుకు ఆదివాసులపై యుద్ధానికి దిగింది. తన దేశ ప్రజలపైనే యుద్ధానికి దిగిన చరిత్ర గురించి మీరు ఎక్కడ్కైన విన్నారో లేదో తెలియదు గానీ, ఈ దేశంలో నేడు జరుగుతున్నది ఇదే. మీరు దక్షణ భారతదేశంలోని 'కొచ్చి' నగరంలో పర్యటిస్తున్న సమయంలో (జనవరి 11, 2023) ఈ దేశ ప్రభుత్వం తన సరిహద్దు బలగాలను, హెలికాప్టర్లను, డ్రోన్లను ఉపయోగించి మధ్య భారతదేశంలోని బస్తర్ ప్రాంతంలోని ఆదివాసీలపై బాంబు దాడులకు పాల్పడింది. ఈ దాడులకు దేశాల మధ్య సరిహద్దు యుద్ధాల్లో వాడే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ చాపర్లను ప్రభుత్వం ఉపయోగించింది. బలప్రయోగం ద్వారానైనా అక్కడి సంపదను, వనరులను బహుళజాతి సంస్థలకు కట్టబెట్టాలని ఈ దేశ పాలకవర్గం ఉవ్విళ్లూరుతోంది. మధ్య భారతదేశంలో బలంగా ఉన్న మావోయిస్టు పార్టీ ఉద్యమాన్ని అణచివేసేందుకే ఆ ప్రాంతంలో సైన్యాన్ని మోహరించాం అని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వాస్తవం మాత్రం మరోలా ఉంది. ఈ దేశ పాలకవర్గాలు గత కొన్ని దశాబ్దాలుగా అక్కడి వనరులను కార్పొరేట్ కంపెనీలకు కారుచౌకగా అమ్మేసేందుకు పథక రచన చేశాయి. ఆ బహుళజాతి కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఆ ప్రాంతంలో ఉన్న ఆదివాసులను చంపేసైనా సరే మాకు అక్కడి సంపదను ఇవ్వమని కార్పొరేట్ సంస్థలు ప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నాయి. ఈ అన్యాయాన్ని ఆదివాసులు దశాబ్దాల తరబడి ప్రతిఘటిస్తున్నారు. భారత ప్రభుత్వ సైనికీకరణకు, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా సాహసోపేతమైన పోరాటం చేస్తున్నారు. ఇది కేవలం తమ జీవన్మరణ సమస్య మాత్రమే కాదనే సందేశాన్ని వాళ్లు ఇస్తున్నారు. ఇది అసలు సిసలైన ఆదివాసీల పోరాటం. ఈ దేశ మూలవాసుల పోరాటం.ఒక ప్రభుత్వం తన దేశ ప్రజలపై గగనతల దాడులకు సాయుధ దళాలను, యుద్ధ విమానాలను వాడటం అంత ర్జాతీయ నిబంధనలకు కూడా విరుద్ధం. కానీ అవేవీ పట్టించుకోకుండా ఈ దేశ పాలక ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మధ్య భారతదేశంలో జరుగుతున్న ఈ వైమానిక దాడుల వెనక అమెరికా ఇంటలిజెన్స్ నేతృత్వం ఉన్నట్లు తెలుస్తోంది. సామ్రాజ్యవాద అనుకూల ఆర్థిక విధానాలకు అలవాటుపడిన భారత పాలకవర్గం సామ్రాజ్యవాద వెన్నుదన్నుతో ఈ యుద్ధానికి తెగబడింది. ఆ దాడుల కొనసాగింపే జనవరి 11, 2013న బస్తర్‌లోని పామేడ్-కిష్టారం ప్రాంతంలో ఘటనగా మేము భావిస్తున్నాం. కామ్రేడ్ అల్కైదా, మీరు చెన్నై నగరంలోని విద్యార్థులతో ముచ్చటిస్తున్న సందర్భంలో ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం గురించి ప్రస్తావిస్తూ 'ఒక సామాన్యుడు మాత్రమే యుద్ధంలో అన్నీ కోల్పోవడానికి సిద్ధంగా ఉంటాడు. అందుకే నేను శాంతిని కోరుకుంటున్నాను' అని అన్నారు. విద్యార్థులుగా మేము కూడా శాంతినే కాంక్షిస్తున్నాం. ఎందుకంటే యుద్ధం సర్వాన్నీ నాశనం చేస్తుంది. కానీ కామ్రేడ్, ఆదివాసీలు తమ మనుగడ కోసం, తమ జీవన్మరణం కోసం అనివార్యంగానే పాలక వర్గాలతో గత కొంత కాలంగా పోరాడుతున్నారు. ఆ పోరాటాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం యుద్ధానికి దిగింది. ఈ దేశ హోం మంత్రి అమిత్‌షా జనవరి 7న రాయ్‌పూర్‌లో 2024 జనరల్ ఎన్నికల్లోగా మావోయిస్టు ఉద్యమాన్ని నిర్మూలిస్తామని ప్రకటించాడు. ఆ ప్రకటన వెలువడిన నాలుగు రోజులకే ఈ దాడి జరిగిందంటే ఈ దేశ పాలకవర్గం యుద్ధానికి ఎంతలా సన్నద్ధం అయ్యిందో అర్థం చేసుకోవచ్చు.ఈ దేశ పాలకవర్గం తన రాజకీయార్థిక ప్రయోజనాల కోసం ఆదివాసీలపై యుద్ధానికి దిగుతున్న వేళ ఈ దేశ పౌరులుగా, యూనివర్సిటీ విద్యార్థులుగా దీన్ని వ్యతిరేకిస్తున్నాం. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థులుగా మేము మిమ్మల్ని కోరుతున్నది ఒక్కటే. మా ఆదివాసీలపై భారత ప్రభుత్వం అమెరికన్ ఇంటలిజెన్స్ కనుసన్నల్లో సాగిస్తున్న యుద్ధం గురించి మాట్లాడండి. జరగబోయే ఈ మారణహోమం గురించి ప్రపంచం దృష్టికి తీసుకెళ్లండి. కామ్రేడ్ చే, 'ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించడానికి సిద్ధంగా ఉండండి' అన్నట్లు మధ్య భారతదేశంలోని ఆదివాసీలపై జరుగుతున్న దాడుల గురించి కూడా స్పందిచమని మేము మిమ్మల్ని కోరుతున్నాం. తమ ఉనికిని, ఈ దేశంలోని వనరులను కాపాడుకునేందుకు ఆదివాసీలు చేస్తున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించమని కోరుతున్నాం. కామ్రేడ్ 'చే' స్ఫూర్తి మాలో ఉన్నంతకాలం అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలుస్తాం. క్యూబాకు అండగా నిలబడతాం.

# సమైక్యతే కాదు, సంక్షేమమూ ముఖ్యమే



రాహుల్ గాంధీ ఏమిటి? 'పప్పు'?- ఇంకెంత మాత్రం కాదు. తన గురించి ప్రజల్లో ఆ విధంగా ఉన్న మనశ్చిత్రాన్ని ఆయన ఎట్టకేలకు రూపుమాపుకున్నారు. ఇప్పుడు ఆయన బృహత్ కర్తవ్యాలను నిర్వహించేందుకు సంకోచించే నాయకుడు ఎంత మాత్రంకాదు. అదంతా గతం. ఇప్పుడు ఆయనలో ఒక మంచి మార్పు వచ్చింది. రాహుల్‌లో కొత్త నాయకుడిని ఆవిష్కరించిన భారత్ జోడో యాత్ర ఎన్నికలలో విజయావకాశాలను మెరుగుపరచుకునేందుకు ఉద్దేశించింది ఎంత మాత్రం కాదు. రాజకీయ ప్రయోజనాలు దాని పాక్షిక లక్ష్యం మాత్రమే. రాహుల్ ఉపన్యాసాలు. ప్రజలతో మాటా మంతీ ఆ యాత్రకొక విశిష్ట అర్థాన్ని కల్పిస్తున్నాయి. ఎన్నికల ప్రయోజనాలకు అతీతమైన 'రాజకీయాల'ను నెలకొల్పేందుకు అవి లక్షిస్తున్నాయి సంకుచిత రాజకీయాలు సామాజిక సామరస్యాన్ని దెబ్బ తీయడాన్ని అవి ప్రశ్నిస్తున్నాయి. సమాజ జీవితాన్ని భయ విద్వేషాల నుంచి బయటపడవేసేందుకే జోడో యాత్ర జరుగుతోంది. ప్రధాన స్రవంతికి ఆవల ఉన్న ప్రజలతో సైతం సంబంధాలను పెంపొందించుకునేందుకే సామాజిక కార్యకర్తలతో కలిసి రాహుల్ నడుస్తున్నారు. అవును, నడుస్తున్నారు- జాతి హృదయంలోకి. రాహుల్ గురించి ప్రజల్లో నెలకొన్న కొత్త భావన ఏమిటి? అధికారాన్ని కైవసం చేసుకునేందుకు ఆరాటపడుతున్న నాయకుడు కానే కాదని, సమస్యల పరిష్కారానికి సుదీర్ఘంగా కృషి చేయవలసిన అవసరముందని అర్థం చేసుకున్న విజ్ఞుడుగా ఆయన్ని అనేక మంది భావిస్తున్నారు. ఆయనలో వచ్చిన మార్పుకు హర్షిస్తున్నారు. ఒక రాజకీయ పార్టీగా ఉన్న భారత జాతీయ కాంగ్రెస్, స్వార్థపర ఎన్నికల ప్రయోజనాలకు అతీతంగా సామాజిక నిరసనోద్యమాలు అన్నిటినీ సమ్మిళితం చేసుకునే ఒక ఉద్యమంగా పరిణమించాలని నేను చాలా కాలం క్రితమే అభిలషించాను. దాని గురించి సవివరంగా రాశాను. భారత్ జోడో యాత్ర కచ్చితంగా అటువంటి మార్పును సాధించింది. కాంగ్రెస్ క్రియాశీలతకు ఒక కొత్త కథనాన్ని నిర్దేశించింది. భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో నరేంద్ర మోదీ సూచనలు ఆ వాస్తవాన్ని పూర్తిగా ప్రతిబింబించాయి. ముస్లింలు బీజేపీకి ఓటు వేయకపోయినప్పటికీ వారితో సన్నిహిత సంబంధాలు నెలకొలుపుకోవాలని ఆయన హితవు చెప్పలేదూ? చర్చిల గురించి, సూఫీ సద్గోష్ఠుల గురించి కూడా ఆయన మాట్లాడారు.భారత్ జోడో యాత్ర ప్రభావశీలతను నరేంద్ర మోదీ సరిగానే అర్థం చేసుకున్నారు. బీజేపీ ప్రచార శక్తి అంతా 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్'. అయితే ఇప్పుడు జోడో యాత్ర ఆ నినాద స్ఫూర్తిని, ఆకర్షణీయతను తగ్గించి వేస్తోంది. యాత్ర సందర్భంగా సమాజంలోని అత్యంత అట్టడుగు వర్గాల ప్రజలతో కూడా రాహుల్ కలగలిసి పోవడం జోడో యాత్రకు ఒక అర్థవంతమైన ప్రాధాన్యాన్ని సమకూర్చుతోంది. ఆయన చూపుతున్న సహానుభూతి సాధికారికమైనది. ఆయన వ్యక్తం చేస్తున్న ప్రేమానురాగాలు చిత్తశుద్ధితో కూడుకున్నవి. తను మాట్లాడడం కంటే గోడు వెల్లబోసుకుంటున్న అభాగ్య ప్రజల మాటలను వినడానికే ఆయన అధిక ప్రాధాన్యమివ్వడం లేదూ? సందేహం లేదు, తాము కోరుకుంటున్న నాయకుడు రాహుల్‌లో ప్రభవిస్తున్నాడని ఎంతో మంది భావిస్తున్నారు. రాహుల్‌లో తమకొక ఆత్మీయమూర్తిని ప్రజలు దర్శిస్తున్నారు. ఆయన మాటలు వారిలో అటువంటి సంవేదనను కలిగిస్తున్నాయి. ఆత్మీయుడు అని ప్రజల్లో ఏర్పడిన రాహుల్ గురించిన మనశ్చిత్రం మహాశక్తిమంతుడు అయిన నాయకుడుగా నరేంద్ర మోదీకి ఉన్న ప్రతిష్ఠను సవాల్ చేస్తోంది.రాహుల్ గాంధీ రాజకీయేతర స్వరంలోని కొత్తదనం ఏమిటి? అది సార్వజనీనమైనది. సకల మతాలు, కులాలకు స్ఫూర్తినిచ్చే సమ్మిళిత సందేశం, మోదీ స్వరం హిందూ మత కేంద్రితమైనది. అన్య వర్గాలను చాలవరకు మినహాయిస్తున్న స్వరమది. మరి రాహుల్ గాంధీ స్వరంలో అంతర్భూతంగా ఉన్న పౌర సంఘీభావం మెజారిటీవాద ఆధిపత్య భావనలను అంతమొందిస్తుందా? రాహుల్ ప్రభావం మూలంగా మోదీ సైతం ఒక సంకీర్ణ స్వరాన్ని వినిపించవలసివున్నదా? మోదీ వైఖరికి విరుద్ధంగా రాహుల్ ఆలంబన చేసుకున్న సమ్మిళిత ఆధ్యాత్మికత మోదీ స్వరం సాధికారికతను ప్రశ్నించగలదా? ప్రస్తుత ప్రభుత్వ మెజారిటీవాద పాలనలో ముస్లింలు నానా వెతలకు గురవుతున్నారని, అయితే హిందువులు ఎటువంటి లబ్ధి పొందడం లేదనే సత్యాన్ని సంఘటితమైన హిందువుల చే గుర్తింప చేయగల శక్తి దానికి ఉన్నదా? సమ్మిళిత పరిస్థితులలో అభివృద్ధికి అవకాశాలు మెరుగ్గా ఉంటాయనే నిగూఢ సందేశం దానిలో ఉన్నదా?ప్రజల వైఖరుల్లో రాహుల్ మార్పులు సాధించగలిగితే బీజేపీ కథనాలు ప్రభావశీలతను కోల్పోతాయి. గతంలో నాయకత్వ బాధ్యతలు చేపట్టేందుకు సంకోచించిన రాహుల్ ఇప్పుడు దేశ సమైక్యతను సంరక్షించేందుకై ఎటువంటి బాధ్యతలనైనా నిర్వహించేందుకు సుముఖత చూపుతున్నారు. దేశ రాజకీయాల భావి గమనానికి దేశ నాయకత్వ బాధ్యతలకు రాహుల్ సంసిద్ధత చాలా కీలకమైనది. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 'మృదు హిందూత్వ'కు పరిమితమవకుండా ప్రత్యామ్నాయ సామాజిక కరుణశీల దార్శనికతకు దృఢంగా నిబద్ధమయినప్పుడు బీజేపీ రాజకీయ వైఖరిలోనూ ఆశ్చర్యకరమైన మార్పు సంభవించడం ఖాయం. కఠిన హిందూత్వ విధానాలను విడనాడి 'మృదు హిందూత్వ' వైపు ఆ పార్టీ తప్పకుండా మొగ్గటమే ఆ మార్పు.సరే, బీజేపీ ప్రభుత్వ పాలన ప్రజాభీష్టాలకు అనుగుణంగా ఉన్నదా? లేదు. ఇది ఆ పార్టీ తన హిందూత్వ ఎజెండా అమలుపరచడంలో వెనక్కు తగ్గేలా చేస్తుంది. 'మృదు హిందూత్వ' పట్ల బీజేపీ మొగ్గు ఆ పార్టీకి ఒక కొత్త ప్రతిష్ఠను సమకూరుస్తుందా? మరిన్ని నియోజక వర్గాలలో దాని విజయావకాశాలను మెరుగుపరుస్తుందా? మరింత విస్తృతంగా ప్రజానీకానికి, ముఖ్యంగా యువజనులు, మహిళా ఓటర్లకు సన్నిహితం చేస్తుందా? మోదీకి ఉన్న సమున్నతమైన 'శక్తిశాలి నేత' అనే ప్రఖ్యాతికి తోడు ఎన్నికల ప్రచారంలో దూకుడు, కర్కశత్వం తగ్గితే బీజేపీకి రాజకీయ లబ్ధి సమకూరుతుందా? మోదీని మూడోసారి ప్రధానమంత్రిగా అంగీకరించేందుకు ప్రజలు సానుకూలత చూపుతారా?ఎవరూ ఊహించలేని విధంగా తన స్వరాన్ని వేగంగా మార్చివేయగల రాజకీయవేత్త నరేంద్ర మోదీ. ఆయన ఆచరణవాది. ఎలాగైనా సరే కార్యసాధకతే ఆయనకు ముఖ్యం. కనుకనే ప్రయోజనం చేకూర్చని ఏ లక్ష్యానికీ ఆయన కట్టుబడి ఉండరు. రాజకీయ ప్రయోజనాలకు ముస్లింలకు వ్యతిరేకంగా భావోద్వేగాలను రెచ్చగొట్టగలరు, రెచ్చగొట్టకుండా సంయమనమూ చూపగలరు. ఈ కారణంగానే ప్రజల మనస్సుల్లో తన గురించి ఒక కొత్త ముద్రను ఏర్పరచుకోవడం రాహుల్ గాంధీకి కష్ట సాధ్యమైన విషయం. తార్కికంగా చూస్తే ప్రజలకు రాహుల్ సన్నిహితుడవుతున్న కొద్దీ బీజేపీ వ్యూహంలో మోదీ మార్పులు తీసుకువస్తారు. ఇటువంటి పరిణామాన్ని భారత్ జోడో యాత్ర నివారించగలుగుతుందా? ఇందుకు తగిన శక్తి దానికి ఉన్నదని భావించడానికి ఆస్కారం లేకుండా ఉన్నది. ప్రస్తుత నిరాశామయ రాజకీయ పరిస్థితులలో అదొక ఆశాజ్యోతిని వెలిగించిన మాట నిజమే. అయితే సంక్షేమానికి అమిత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా మాత్రమే అది సుస్థిరంగా, సుదీర్ఘంగా వెలిగేలా చేసుకోగలం. మరి బీజేపీ ప్రభుత్వం కూడా సంక్షేమ కార్యక్రమాలకు అగ్రప్రాధాన్యమిస్తోంది కదా అది అమలుపరుస్తున్న లావాదేవీల, జీవనాధార సంక్షేమ విధానాల స్థానంలో కొత్త సంక్షేమ విధానాలను ప్రవేశపెట్టి తీరాలి. ప్రజల్లో తన పట్ల నెలకొన్న కొత్త భావనను మరింతగా దృఢతరం చేసుకోవాలంటే కాంగ్రెస్‌కు ప్రభావశీలమైన సంక్షేమవాద ఎజెండాను ఆయన నిర్దేశించాలి.కాంగ్రెస్‌లో సంస్థాగతమైన బలహీనతలు చాలా చాలా ఉన్నాయి. అయినప్పటికీ పాత పెన్షన్ విధానాన్నే అమలుపరుస్తామన్న హామీతోనూ, 'అగ్నివీర్' విధానాలను తీవ్రంగా వ్యతిరేకించడం ద్వారాను హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించింది. తదుపరి విడత భారత్ జోడో యాత్ర సందేశం కేవలం సామాజిక కరుణశీలతకే పరిమితం కాకూడదు. సంక్షేమ హామీలు కొరవడిన దయాళుత్వం వల్ల ప్రయోజనం ఉండదు. దేశ రాజకీయాలలో నిర్ణయాత్మక మార్పుకు అది ఏ విధంగానూ దోహదం చేయదు. దీనిని దృష్టిలో ఉంచుకుని సుసంగతమైన సంక్షేమ విధానాలను కాంగ్రెస్ ప్రకటించాలి. నిర్దిష్ట కాలపరిమితిలో వాటిని అమలుపరుస్తామని స్పష్టంగా చెప్పాలి. ఇందులో భాగంగా మెరుగైన విద్యావకాశాలను కల్పిస్తామని రాహుల్ వాగ్దాన మివ్వాలి. 'కేజీ నుంచి పీజీ దాకా ఉచిత విద్య' అన్న హామీ ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఇతోధికంగా తోడ్పడిందనే విషయాన్ని కాంగ్రెస్ దృష్టిలో పెట్టుకోవాలి. విద్య ద్వారా సాధికారిత సాధించాలన్న అసంఖ్యాక ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి. విద్యతో పాటు ఆరోగ్య భద్రత, విద్యుత్, వ్యవసాయ సబ్సిడీలు మొదలైన రంగాలకు భారీ మొత్తాల్లో నిధులు సమకూర్చాలి. సామాజిక కరుణశీలతతో కూడిన వ్యవస్థీకృత సంక్షేమ విధానాలు బీజేపీ పట్ల ప్రజల మొగ్గును నిరోధిస్తాయి. అంతేకాక అటువంటి ఎజెండా కాంగ్రెస్ తన సంస్థాగత బలహీనతలను అధిగమించడంలో కాంగ్రెస్‌కు విశేషంగా తోడ్పడుతుంది. నయా ఉదారవాదవాద విధానాలను సమర్థించే వారిని సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని రాహుల్‌కు భారత్ జోడో యాత్ర కల్పించింది. అయితే ఆ దిశలో ఒక కొత్త దార్శనిక స్పష్టతను ఆయన సాధించగలడా? ఇప్పటివరకు ఆయన చెప్పిన విషయాలేవీ అందుకు ఆశాజనకమైన సూచనలుగా లేవు. ప్రపంచ వ్యాప్తంగా కొత్త పవనాలు వీస్తున్నాయి. బ్రెజిల్‌లో లూలా, చిలీలో వామపక్షాలు అధికారానికి రావడం సామాజిక ప్రజాస్వామిక రాజకీయాలు సుసాధ్యమేనన్న భరోసాను కలిగిస్తున్నాయి. భారత్‌కు ఇప్పుడు ఒక లూలా అవసరం. మరి రాహుల్ గాంధీ భారతదేశ లూలా అవుతారా?

# న్యాయ వ్యవస్థే అత్యున్నతమైనది!

అఖిల భారత శాసన సభాధ్యక్షుల సమావేశంలో న్యాయవ్యవస్థ పాత్రపై లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్ చర్చను లేవనెత్తారు. దీనిపై దేశ ప్రజలు అప్రమత్తం కావాలి. జాతీయ న్యాయ నియామకాల కమిషన్ (ఎన్‌జేఏసీ) విషయమై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పార్లమెంటు సార్వభౌమాధికారానికి భంగకరమని, ప్రజాతీర్పును అగౌరవపరిచేదని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అభివర్ణించారు.న్యాయ వ్యవస్థపై పాలకపక్షం చేస్తున్న దాడి ఇప్పుడు బహిరంగమైంది. మనం ఇసుకలో తలదూర్చిన ఉష్ట్రపక్షిలా ఉండలేమని ఆయన అన్నారు. ఇందుకు మద్దతుగా రాజ్యాంగం నిర్దేశించిన అధికార విభజన సూత్రాన్ని సుప్రీంకోర్టు అనుసరించాలని స్పీకర్ ఓం బిర్లా అన్నారు. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలతో సామరస్యంగా న్యాయ వ్యవస్థ పనిచేయాలని ఈ ఇద్దరు పెద్ద మనుషులు కోరుతున్నారు.నీవెంత ఉన్నతస్థానంలో ఉన్నా, రాజ్యాంగం నీకన్నా ఉన్నతమైనది. ఇదీ ప్రజాస్వామ్య సూత్రం. భారతదేశంలో ఇదేవిధంగా ఉంటుంది. రాజ్యాంగం ప్రాథమిక పత్రం, పరమోన్నతమైనది. శాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖలను ఏర్పాటుచేయడమే కాదు, వాటి అధికారాలను, పరిమితులను నిర్వచించింది. 1946 డిసెంబర్ 11ననే రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగసభకు ఈ విషయాన్ని గుర్తు చేశారు. మనం ఎంతోకాలంగా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నాం. ఈ రాజ్యాంగసభ ఏర్పాటుకు మూడు కారణాలున్నాయి. మొదటిది, మన దేశభక్తుల త్యాగాలు. రెండవది, బ్రిటిష్ దేశ చరిత్ర, వారి స్వార్థం, వారి ఔదార్యం. మూడవది, ఇప్పటి ప్రపంచ పరిస్థితులు, తీవ్రమైన పరిస్థితు లు, ప్రపంచంలో చెలరేగుతున్న శక్తులు. ఈ పరిస్థితుల సమ్మేళనంలోనే మన రాజ్యాంగ సభ ఉనికిలోకి వచ్చింది.రాజ్యాంగం ప్రజలకు ప్రాథమిక, ఇతర హక్కులను కల్పించింది. కానీ అంబేద్కర్ చెప్పినట్టు.. 'తమ హక్కులకు భంగం వాటిల్లినప్పుడు వాటిని కాపాడుకునే మార్గం లేకపోతే, ఆ హక్కులు లేన ట్టే'. ఈ మేరకే 32వ అధికరణం ఏర్పడ్డది. ఇది హక్కుల పరిరక్షణకు సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం కల్పించింది. 13 (2) అధికరణం ప్రత్యేకమైనది. రాజ్యం ఈ భాగం కల్పించిన హక్కులను రద్దు చేయలేదు, బలహీనపరచలేదు. ఇందుకు భిన్నం గా చేసిన ఏ చట్టమైనా చెల్లుబాటు కాదని ఈ అధికరణం స్పష్టం చేసింది.ఈ అధికరణం రాజ్యాంగసభలో 8వ అధికరణంగా చర్చకు వచ్చింది. 1948 నవంబర్ 25, 26, 29 తేదీలలో చర్చ జరిగింది. 1971లో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 24వ (రాజ్యాంగ) సవరణ ద్వారా 13వ అధికరణంలో ఉప అధికరణం (4)ను పార్లమెంటు చొప్పించింది. 368 అధికరణం ప్రకారం చేసే సవరణలకు 13 అధికరణం వర్తించదని పేర్కొన్నారు. దీం తో 13వ అధికరణం బలహీనపడింది. ఈ సవరణ తర్వాత కాలంలో తెచ్చింది. పార్లమెంటులో కాంగ్రెస్‌కు ఉన్న మెజారిటీ వల్ల జరిగింది. పార్లమెంటుకు రాజ్యాంగాన్ని సవరించే అధికారం ఉన్నప్పటికీ, 368 అధికరణం కింద రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చలేదని కేశవానంద భారతి-కేరళ రాష్ట్రం కేసులో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ప్రాథమిక హక్కులు, చట్టబద్ధ పాలన, న్యాయసమీక్ష, అధికార విభజన, స్వతంత్ర న్యాయ వ్యవస్థ మొదలైనవి మౌలిక స్వరూపం కిందికి వస్తాయి.

## ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో దంపతులకు తీవ్రగాయాలు



మధిర రూరల్ జనవరి24 ప్రజాపాలన ప్రతినిధి :మధిర మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో ఆర్టీసీ బస్సు బైక్ ను ఢీకొనడంతో కృష్ణాజిల్లా రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లెకంటి స్వామి నీలమ్మ దంపతులకు తీవ్ర గాయాలు, పిల్లలకు స్వల్ప గాయాలయ్యాయి. ఆర్ అండ్ బి రోడ్డు రోడ్డు ఆక్రమణకు గురి కావడం వలన నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి గ్రామస్తులు తెలిపారు. ఇదే తరుణంలో ఈరోజు పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదాన్ని స్థానికులు 108కి సమాచారం అందించగా, సిబ్బంది అక్కడికి చేరుకొని పైలెట్ రవీంద్ర ద్వారా క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డల కుటుంబంలో వెలుగులు



చేవెళ్ల జనవరి 24, (ప్రజపాలన ): రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తెలిపారు.చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరయ్యారు.మండలానికి చెందిన 41మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 46 కళ్యాణ లక్ష్మి చెక్కులు,షాది ముబారక్ 4 చెక్కులు, సీఎంఆర్ఎఫ్ 11 చెక్కులు,52,26000 లక్షల విలువగల చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%ౌ% రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పలు పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు.సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు.ఈ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు,వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్పల్లీ కృష్ణా రెడ్డి, చేవెళ్ల మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, ఇంద్రన్న యువసేన అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫయాజుద్దీన్, నాయకులు అబ్దుల్ ఘని, గడ్డమీది శేఖర్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వివిధ గ్రామాల ప్రజలు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలిలిజడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మంగళవారం నాడు దెందుకూరు గ్రామంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రెండో విడత కంటి వెలుగు ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకోవాలని వారి కోరారుకంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంపేదవారి సంక్షేమం బి ఆర్ ఎస్ తోనే సాధ్యం అని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంలో భాగంగా ఈరోజు మధిర మండలం దెందుకూరు గ్రామంలో స్థానిక మరియు మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు గ్రామీణ ప్రాంతాల వారు పేదవారు కంటి చూపు లేక ఆసుపత్రికి వెళ్లి చూయించుకునే ఆర్థిక స్తోమత లేక బాధపడుతున్నటువంటి వారికి కోసం వైద్యులు గ్రామానికి వెళ్లి కళ్ళు పరీక్ష చేసి సమస్యకు సంబంధించిన కళ్ళజోడు ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమం దేశంలో ఏ రాష్ట్రంలో లేదని ప్రతి పేదవాడి బాధను అర్థం చేసుకొని వారికి ఎంత సంక్షేమ పథకాలు అందజేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, వైద్యులు అధికారులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# బహిరంగ మలమూత్ర రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి: వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 24 జనవరి ప్రజా పాలన : ప్రతి గ్రామాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం మరపల్లి మండల పరిధిలోని బూచన్ పల్లి, కొత్లాపూర్, పట్లూరు గ్రామాల అనుబంధ గ్రామాలు జాజిగుబ్బర్ తండా, అల్లాపూర్, పట్లూరు తండాలో మీతో నేను కార్యక్రమంలో భాగంగా భూచన్ పల్లి సర్పంచ్ జయ దయాకర్ ముదిరాజ్ కొత్లాపూర్ సర్పంచ్ నల్లోల్ల ప్రభాకర్ పట్లూర్ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ అధ్యక్షతన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాదిరీగ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 7 నుండి 11 గంటల వరకు వీధి వీధి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాజిగుబ్బర్ తండాలో పంట పొలాలలో అవసరమైన చోట నూతన స్తంభాలు ఏర్పాటు చేసి, వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలన్నారు. అల్లాపూర్ గ్రామానికి నూతనంగా ఒక ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. అల్లాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ పైపుల లీకేజిలను సరి చేసి గ్రామానికి సరిపడా నీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. జాజిగుబ్బర్ తండా, అల్లాపూర్, పట్లూర్ తండాలలో వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు, రేషన్ బియ్యం ఎక్కడికక్కడ అదే గ్రామంలో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అల్లాపూర్, జాజిగుబ్బర్ తండా మరియు పట్లూరు తండాల్లో మురుగు కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకొని, వాటిని వాడుకలో ఉంచుకోవాలన్నారు. పాడు బడ్డ ఇళ్ళు, పిచ్చిమొక్కలు తీసేసి, ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేయాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం బూచన్ పల్లి గ్రామానికి చెందిన ముగ్గురికి కొత్లాపూర్ గ్రామానికి చెందిన ఒకరికి మంజూరైన ఒక లక్ష 76 వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. పట్లూరు తండా రాంపూర్ అల్లాపూర్ ఈ గ్రామాలను కలిపి ఒక గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పట్లూరు తండా వాసులు పట్లూరు గ్రామానికి అనుబంధంగా కొనసాగుతామని సభాముఖంగా చెప్పారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే జిపిగా ఏర్పాటు కావాలంటే కనీసం 500 జనాభా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పబ్బె మధుకర్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మల్లేశం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాయబ్ గౌడ్ ఎంఆర్ఓ శ్రీధర్ ఇంచార్జ్ ఎంపిడిఓ మహేష్ ఏఓ వసంత ఆర్ డబ్ల్యూఎస్ సాయినాథ్ పిఆర్ఏఈ శ్రవణ్ కుమార్ ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలపై వివక్ష జాఢ్యాన్ని రూపు మాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలి




ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి :జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యలయ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ అధికారి మోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ అమోయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆడ మగ అనే తేడాలు పిలిచే పిలుపులో ఉండాలి తప్ప చూపించే ప్రేమలో ఉండకూడదని, సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆడ పిల్లలు వివక్షకు గురవుతున్నారని అన్నారు, గ్రామీణ ప్రాంతాలలో ఈ వివక్ష ఎక్కువగా ఉన్నదని ఈ జాఢ్యాన్ని రూపుమాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని అందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని అన్నారు. అమ్మయిలు ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని, బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. పాఠశాలలలో విద్యార్థి, విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన, ప్రతి అంశం పై చర్చించే విధంగా శిక్షణ ఇవ్వాలని డీఈఓకు సూచించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ శ్రీదేవి మాట్లాడుతూ తల్లి తండ్రులు, టీచర్లు స్నేహాభావంతో ఉన్నపుడు సమాజంలో అమ్మయిలు ఎదుర్కొంటున్న సమస్యలను వారితో ధైర్యంగా చేపగలుగుతారని తెలిపారు. అధికారులు, ఎన్జీఓలు గ్రౌండ్ స్థాయిలో విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని, అమ్మయిలను గర్భస్థ శిశువు నుండి కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. అనంతరం బాలికలు సమాజానికి మణిహారం బాలికలకు రక్షణ కల్పిద్దాం వారి బంగారు భవితకు పునాది వేదం స్వేచ్ఛాయుతమైన వాతావరణం మరియు పోషకాహారం అందించి వారి అభివృద్ధికి తోడ్పడుదాం బాలికలను బ్రతకనిద్దాం, చదవనిద్ధం 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేద్దాం మన వంతు సహాయం అందించి బంగారు తెలంగాణకు బాటలువేద్దామని కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అమ్మయిలు వారి వారి అనుభవాల గురించి తెలిపారు. బేటీ బచావో- బేటీ పఢావో కాలెండర్, కెరీయర్ గైడెన్స్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ విడుదల చేశారు. వివిధ అంశాలలో, జాతీయ స్థాయిలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విధ్యార్థులకు నగదు బహుమతి, ప్రశంస పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్, మహిళా, శిశు సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ విశాల, సీడబ్ల్యూసి ఛైర్మన్ నరేందర్ రెడ్డి, అంజన్ రావు, జిల్లా విద్యశాఖ అధికారి సుశీందర్ రావు, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి మోతి, సూపర వైజర్స్, చైల్డ్ లైన్ కోర్డినేటర్లు, వివిధ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు, వివిధ ఎంన్జీవోల అధికారులు పాల్గొన్నారు.

## బాలికల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

### 35 లక్షల రూపాయలతో స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలోనీ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ మీడియం( ఆల్ ఇన్ వన్) స్టడీ మెటీరియల్స్ ను విద్య విలువ తెలిసిన వాడిగా ప్రతి సంవత్సరం లక్షలు వెచ్చించి మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత స్టడీ మెటీరియల్స్ ను అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్, భువనగిరి పార్లమెంటు సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరై ఆయన చేతుల మీదుగా బొంగులూరు మోడల్ స్కూల్లో విద్యార్థులకు మంగళవారం స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం గొప్పదని తలచి మర్రి నిరంజన్ రెడ్డి విద్యార్థులకు మెటీరియల్స్ ప్రతి సంవత్సరం పంపిణీ చేస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. బుధవారం నుండి నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ అందజేస్తారని ఆయన తెలిపారు. పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పదవ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన వారికి తగిన పారితోషకాలు ఉంటాయని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నగదు పారితోషకం అందించారు ఈ కార్యక్రమంలో ఆదిభట్ల చైర్ పర్సన్ ఆర్థిక గౌడ్, జెడ్పిటిసి భూపతిగల్ల మహిపాల్,మర్రి నిత్య నిరంజన్ రెడ్డి, కొత్త కుర్మ శివకుమార్,ఎంఎన్ఆర్ యువసేన అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి, అర్చన, మౌనిక, బాలరాజు గౌడ్, శంకర్ గౌడ్, రజనీకాంత్, లావణ్య పాండురంగారెడ్డి శంకర్ స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, మోడల్ స్కూల్ స్కూల్ ప్రిన్సిపల్ లావణ్య, వైస్ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాలలో గీత పారిశ్రామిక సహకార సంఘాలను ఏర్పాటు చేయాలి: గీత పని వారు డిమాండ్



బోనకల్, జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధి: ఏజెన్సీ ప్రాంతాలలో గీత వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న గీత పనివార్లకు కూడా గీత పారిశ్రామిక సహకార సంఘాలను ఏర్పాటు చేసి ప్రభుత్వాలు వారిని ఆదుకోవాలని గీత పని వారుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి లిబొమ్మగాని నాగభూషణం రాష్ట్ర ఉపాధ్యక్షులు దూసరి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్లు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన గీత పనివారుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. 1/70 యాక్ట్ అమల్లో ఉన్న ప్రాంతాలలో కూడా గీత పారిశ్రామిక సహకార సంఘాలను ఏర్పాటు చేసి వారిని కూడా ఆదుకోవాలని అన్నారు. ఇప్పటివరకు ఎంతోమంది తాడిచెట్టు, ఈత చెట్ల పైనుండి పడి వికలాంగులు అయి ప్రాణాలు వదిలిన వారు ఎటువంటి సహాయం పొందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మైదాన ప్రాంతంలో కూడా చాలామంది గీత పనివారలు అంగవైకల్యం కలిగినప్పటికీ ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారం ఇంతవరకు అందకపోవటం దురదృష్టకరమన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో నీరా సెంటర్ ను నెలకొలపాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు. గీత పారిశ్రామిక సహకార సొసైటీ లకు చెట్లు పెంపకం కోసం 10 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బొమ్మగాని ధర్మ బిక్షం స్థాపించిన గీతపనివార్ల సంఘం 75 సంవత్సరాలుగా గీత పనివారలను సంఘటితం చేసి పోరాడుతుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. రాబోయే రోజుల్లో గీత పని వారి సమస్యల పరిష్కారం కోసం ఐక్య కార్యాచరణ నిర్వహించటం కోసం ముఖ్యపాత్ర పోషిస్తామన్నారు . కార్యక్రమం అనంతరం గీత పనివారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను వారు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, గీత పనివారల సంఘం రాష్ట్ర నాయకులు కోడూరు వెంకటేశ్వర్లు, తాటిక్రింద కొండయ్య, బంధం నాగేశ్వరావు,ముష్టికుంట సొసైటీ అధ్యక్షులు ధరగాని నాగేశ్వరరావు,డీసీసీ కార్యదర్శి బంధం నాగేశ్వరావు, గీత కార్మిక సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు, గీత పనివారుల సంఘం నాయకులు పరసగాని లక్ష్మణ, సంపేట లోకేష్,బండి కొండయ్య, దుసరి కళ్యాణ్, పెద్ది కౌడన్య గౌడ్, దూసరి గోపాల రావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ నియమకాలలో జరిగిన అవకతవలు వెంటనే పరిష్కరించాలి: తిరుమల్ రావు అరిగెల డిమాండ్



మంచిర్యాల టౌన్, జనవరి 24, ప్రజాపాలన : పోలీస్ నియమకాలలో జరిగిన అవకతవల వెంటనే పరిష్కరించాలని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమల్ రావు అన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ సేన రెడ్డి ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఐ బి చౌరస్తాలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోలీస్ నియామకాలలో భాగంగా అభ్యర్థులకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు ఇబ్బంది కరంగా ఉండడం మూలంగా అట్టి నిబంధనలను తొలగించి, పాత పద్ధతిలో ఎంపిక చేయాలని అన్నారు.దీనిపై హైకోర్టు కూడా అభ్యర్థుల తగు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసిన ఏ మాత్రం పట్టించుకోకుండా కోర్టు ఉత్తర్వులనే ధిక్కరించి నియామకాలను చేపడుతుందని మండిపడ్డారు. రన్నింగ్ లో క్వాలిఫై అయిన వారందరిని మెయిన్స్ పరీక్ష కి అనుమతించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అజయ్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు అడెపు రవి, రచ్చ నరేష్, వంశీ, రోహిత్, రాజు,శ్రీనివాస్, రాజేష్, గోపి,లోకేష్,సందీప్,ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడి కారు అద్దాన్ని ధ్వంసం చేసిన దుండగులు



శంకరపట్నం జనవరి 24 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో మంగళవారం నిలిపి ఉంచిన కారు అద్దాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పగల గొట్టడం స్థానికంగా చర్చినీయాంశమైనది. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాంపల్లి తిరుపతి రహదారి పక్కన నిలిపి ఉంచగా కారు అద్దాన్ని రాయితో పగులగొట్టారు. స్థానిక ప్రజాప్రతినిధి జన్మదిన వేడుక ర్యాలీలో పాల్గొన్న యువకులుగా తిరుపతి అనుమానిస్తున్నారు. మండల కేంద్రంలో సీసీ కెమెరాలు లేకపోవడంతో దుండగులను గుర్తించడం కష్టతరంగా మారింది. ఇలాంటి ఘటనలు, దొంగతనాలు, పునరావృతం కాకండా ఉండెందుకు రక్షణ చర్యల్లో బాగంగా సీ సి టీవీ కెమెరాలు ఏర్పాటు చేయలని స్థానికులు కోరుతున్నారు.

# రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి: ఏబీవీపీ



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి: విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వంరంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం- సాగర్ జాతీయ రహదారి అంబేద్కర్ చౌరస్తా వద్ద రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యార్థులతో ర్యాలీతో వెళ్లి,రాస్తారోకో నిర్వహించడం జరిగింది,అనంతరం విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు అయినప్పటికీ కూడా ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యార్థులు అనేకమైన విద్యారంగ సమస్యలతో సతమతమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి పేద మధ్యతరగతి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న 5000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలనీ. స్కాలర్షిప్లను ప్రతి నెలకు 3500 రూ ల చొప్పున ప్రతీ విద్యార్థి అకౌంట్లలో వేయాలని,సంక్షేమ హాస్టల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ గురించి హైకోర్ట్ సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని,300 గురుకులాలకు నూతన భవనాలు నిర్మించి,మౌళిక వసతులు కల్పించాలని,ప్రభుత్వ జూనియర్ కాళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని,యూనివర్సిటీలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని,ఇబ్రహీంపట్నంలో ని నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెంటనే విద్యార్థులకు అందుబాటులోకి తేవాలి,ప్రతి గ్రామానికి ఆర్ టి సి బస్సులను విద్యార్థులకు అనుకూలంగా నడపాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ఏబీవీపీ పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీరామ్,వీరపట్నం జిల్లా కన్వీనర్ సాయి చరణ్,గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ వంగ. సంజీవ రెడ్డి,సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ కృష్ణ,హాస్టల్ కన్వీనర్ జగదీష్, ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ సందీప్,హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు ప్రవీణ్,సందీప్,సీనియర్ నాయకులు పవన్,వీరపట్నం, కందుకూరు,మహేశ్వరం నగర కార్యదర్శులు ముత్యాల. సాయి చందు,సాయి, రాఘవేందర్, నాయకులు గణేష్,శివాని,శివలిలా,దీపక్,శి వ,జగన్,ప్రసాద్,సన్నీ,అనిల్, చోటు,జగదీష్,విజయంద్ర, వినేయ్,రాజేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| గొర్లబాబూరావు | తల్లాడ | 9848236015 |
| ఎన్.బండయ్య | చేవెళ్ల | 9959032940 |
| నరేందర్ | చేవెళ్ల | 9490148304 |
| ఎం.పరమేష్ | శంకరపల్లి | 7989723793 |
| జి.అర్జున్ | శంకరపట్నం | 7386777544 |
| ఎం.యాదయ్య | చేవేళ్ల నియోజకవర్గం | 8328236516 |
| ఎం.మురళీ | షాబాద్ | 9989770468 |


## బాబా విగ్రహం ఏర్పాటు: మాజీ కార్పొరేటర్ జోత్స్నా నాగేశ్వరావు



మేడిపల్లి, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్ రాజేంద్రనగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలో రూ1.35 లక్షలతో 4 ఫీట్ శ్రీ సాయి బాబా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు విగ్రహ దాత మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరావు పేర్కొన్నారు. ఆలయ నిర్మాణం జరుగుతున్న తరుణంలో కాలనీ వాసులందరూ కలిసి ఆలయ నిర్మాణ సహాయం కొరకు మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరావు కలవటం జరిగింది. గతంలో ఇచ్చిన మాట ప్రకారంగా కాలనీ వాసులందరితో మాట్లాడి తమవంతు సహాయంగా మాజీ కార్పొరేటర్ శ్రీ సాయి బాబా విగ్రహన్ని ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ విగ్రహన్ని షిరిడీ నుంచి తెప్పించటం జరిగింది.

## ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి



చేవెళ్ల నియోజకవర్గం (ప్రజాపాలన) కేంద్ర బొగ్గు గనులు భూగర్భ జలాల మంత్రివర్యుల కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. మంగళవారం మొహినాబాద్ మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బీజేపీ పార్లమెంటరీ నియోజకవర్గం సమావేశం సందర్భంగా విచ్చేసినటువంటి పెద్దలు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులు ప్రహ్లాద్ కుమార్ జోష్ ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి మండల ఇంచార్జి కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇస్తూ.. ఎస్సీ వర్గీకరణ కోసం తెలుగు నేలపై మాదిగలు 28 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న సందర్భంలో గల్లి నుంచి మొదలుకొని ఢిల్లీ వరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు సంపూర్ణంగా బిజెపి పార్టీ మద్దతు తెలిపి. వంద రోజులలో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి నేటికి ఎనిమిది సంవత్సరాలు గడిచిన వర్గీకరణ బిల్లు పార్లమెంటు లో ప్రవేశ%ఎ%పెట్టడం లో నిర్లక్ష్యం చేయకుండా ఈ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో తక్షణమే వర్గీకరణ బిల్లును మదిగల కు ఇచ్చిన మాట ప్రకారంగా ప్రవేశ పెట్టే విధంగా చొరవ చూపి కేంద్ర పెద్దలు ప్రధానమంత్రి హోం శాఖ మంత్రులను ఒప్పించాల్సిందిగా కేంద్ర మంత్రి వర్యులను విజ్ఞప్తి చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మొహినాబాద్ మండల కన్వీనర్ రాజు మాదిగ. శంకర్ పల్లి మండల నాయకులు ఆసిగల్ల గండయ్య మాదిగ. శ్రీనివాస్ మాదిగ. %మీాఖీ% శంకర్ పల్లి మండలం కన్వీనర్ వంశీ మాదిగ. మనోజ్ మాదిగ. తదితరులు పాల్గొన్నారు..

## పవర్ ప్లాంట్ పి.పి.ఏ పెంపు కోసం కౌన్సిల్ తీర్మానం చేయాలి



మంచిర్యాల టౌన్, జనవరి 24, ప్రజాపాలన: పవర్ ప్లాంట్ పి.పి.ఏ పెంపు కోసం కౌన్సిల్ తీర్మానం చేసి కార్మికులను ఆదుకోవాలని, పవర్ పర్చేస్ అగ్రిమెంట్ (పి.పి.ఏ) పొడిగించాలని శాలివాహన పవర్ ప్లాంట్ కార్మికులు మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్యకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పెంట రాజయ్య సానుకూలంగా స్పందించి స్థానిక శాసన సభ్యుల, కౌన్సిల్ సభ్యుల సహకారముతో కౌన్సిల్ తీర్మానం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కార్మికులకు న్యాయం చేస్తామని తెలిపారు. అనంతరం కార్మిక సంఘము అధ్యక్షులు కుంటాల శంకర్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శాలివాహన 6 మెగా వాట్స్ బయోమాస్ పవర్ ప్లాంట్ నిర్మించి ప్రభుత్వంతో పవర్ పర్చేస్ అగ్రిమెంట్(పి.పి.ఏ)20 సంవత్సరాల పాటు చేసుకున్నారు,ఈయొక్క అగ్రిమెంట్ 2022 డిసెంబర్ నెల 6వ తేదీతో ముగిసింది, ఈయొక్క కంపెనీలో సుమారుగా 200 మంది కార్మికులు కంపెనీలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు, మధ్యంతరంగా కంపెనీ మూసి వేస్తే కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని అన్నారు. పవర్ ప్లాంట్ నకు మరో పది సంవత్సరాల పాటు పి.పి.ఏ.పొడిగించే విధంగా మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసి తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు బొలిశెట్టి సునీత కిషన్,ఆఫీజబేగం,చైతన్య సత్యపాల్ రెడ్డి,వంగపెల్లి అనిత,మెరుగు మహేశ్వరి గార్లు, కార్మిక సంఘము అధ్యక్షులు కుంటాల శంకర్,జనరల్ సెక్రెటరీ ఎన్.సత్యనారాయణ,ఉపాధ్యక్షులు సగ్గుర్తి ఆనందరావు,కాయితి శ్రీనివాస్,అసరి రాజయ్య, ఇసారపు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# శిధిలావస్థలో కేశవపట్నం చేపల కేంద్రం భవనం



శంకరపట్నం జనవరి 21 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం పెద్ద చెరువు వద్ద గల చేపల కేంద్రం భవనం శిధిలావస్థలో ఉంది. ఈ భవనాన్ని నిర్మించి రెండు మూడు దశాబ్దాలు గడిచినప్పటికీ కొత్త భవనాన్ని మత్స్య శాఖ వారు నిర్మించకపోవడంతో శిధిలావస్థలో ఉన్న ఈ భవనంలోనే చేపల కేంద్రం కార్యాలయ సిబ్బంది వారి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ప్రమాదకరంగా ఉన్న ఈ భవనాన్ని తొలగించి కొత్త భవనాన్ని నిర్మించాలని సిబ్బంది కోరుతున్నారు. మత్స్యశాఖ అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## కరెంట్ బిల్లులకు వ్యతిరేకంగా బిజెపి ధర్నా



శంకరపట్నం జనవరి 21 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై శనివారం బిజెపి మండలాధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. విద్యుత్ వినియోగదారులకు విధించే బిల్లులో ఏ సి డి అదనపు చార్జీలను వేయడం వలన ప్రజలకు విద్యుత్ బిల్లుల భారం అధికమవుతుందని, వెంటనే అదనపు చార్జిలను ఎత్తివేయాలని వారు నినదించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మాడ వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు అనిల్, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, బిజెపి వివిధ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా నాగమణి



వికారాబాద్ బ్యూరో 24 జనవరి ప్రజా పాలన : నూతన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గా కే నాగమణి బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## సీఎంఆర్ఎఫ్, రైతు బీమా చెక్కులు పంపిణీ చేసిన జడ్పీ చైర్మన్



బోనకల్, జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రం లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసు తో, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో మంజూరైన 5,00,000/- లక్షల రూపాయల విలువ చేసే 11 సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో మరీదు వేంకటేశ్వర్లు ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా బోనకల్ గ్రామంలో గుగులోత్ సైదా ఇటీవల మరణించడంతో వారికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతు బీమా' పథకం ద్వారా మంజూరైన 5,00,000/లక్షల రూపాయల చెక్ ను వారి కుటుంబానికి అందజేసివారి చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, మండల రైతు కన్వీనర్ వేమూరి ప్రసాద్, రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, బోనకల్ సహకార సంఘం అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ బోనకల్ గ్రామ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, బోనకల్ మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు, మాజీ సహకార సంఘం అధ్యక్షులు యార్లగడ్డ చిన్న నరసింహ, గ్రామ రైతు కన్వీనర్ మోర్ల నరసింహారావు, మోర్ల శ్రీను, యార్లగడ్డ రమేష్ ,వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువకిశోరం ప్రశాంత్ రెడ్డి ప్రగతి నివేదక యాత్ర



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి :యాచారం మండలం పరిధిలోని ప్రతి పల్లెకు.. ప్రతి గడపకు.. ప్రతి గుండెకు ప్రతి కుటుంబానికి అండగా ఉంటడని గ్రామంలో ఉన్న ప్రతి సమస్య కు పరిష్కారం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు నియోజకవర్గ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కి సమస్యలు తెలుపుతూ వెంటనే నిధులు విడుదల చేసన్తా అంగరంగ వైభవంగా ప్రగతి నివేదిక యాత్ర కొనసాగుతుంది.ముఖ్యంగా యాత్రలో భాగంగా బంటి యూత్ ఫోర్స్ సభ్యులు యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జెర్కొని రాజు ఆధ్వర్యంలో యువజన విభాగం, విద్యార్థి విభాగం పూర్తిగా తన వెంటనే పగలు రాత్రి ఉంటున్నారు.

## దాడికి పాల్పడిన ఇద్దరు రిమాండ్

లక్షెట్టిపేట, జనవరి 24, ప్రజాపాలన:మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణంలోని జెండా వెంకటాపూర్ కు చెందిన పెట్టెం రవి, బలరావుపేట్ చెందిన బగ్గని నరేష్ లపై ఊత్కూర్ చౌరస్తాలో దాడికి పాల్పడిన రాజస్థాన్ కు చెందిన ఉదారం , గిలారాం లను మంగళవారం రిమాండ్ చేసినట్లు లక్షెట్టిపేట ఎసై ఎస్. లక్ష్మణ్ తెలిపారు. రాజస్తాన్ కు చెందిన ఉదారాం, గిలారాం అనే ఇద్దరు వ్యాపారులు గత కొన్ని సంవత్సరాల నుండి బస్టాండ్ ఏరియాలో పాల ప్యాకెట్లు, పాల పదార్థాల వ్యాపారం చేసుకుంటున్నారు. ఈనెల 21న ఊత్కూర్ చౌరస్తాలో జర్సీ బాదాం మిల్కు డిస్ట్రిబ్యూషన్ విషయంలో జెండా వెంకటాపూర్ కు చెందిన పెట్టెం రవి, బలరావుపేట్ చెందిన బగ్గని నరేష్ అనే ఇద్దరు వ్యక్తులతో ఎజన్సీ విషయంలో గొడవ జరిగింది. ఈగొడవలో రవి , నరేష్ ల ను రాజస్థాన్ కు చెందిన పైన తెలిపిన వ్యాపారులు ఇద్దరు బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ పెట్టెం రవి సోదరుడు పెట్టెం శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి నిందితులను రిమాండ్ కొరకు కోర్టుకు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.

## క్రైస్తవులపై దాడులు జరిగితే ఊరుకోం..

### టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బిషప్ సుదర్శనం..



కల్లూరు, జనవరి 24 (ప్రజాపాలన న్యూస్):సమాజంలో క్రైస్తవులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు బిషప్ ఎం. డేవిడ్ సుదర్శనం అన్నారు. మంగళవారం ఖమ్మంజిల్లా కల్లూరులో టిసిసి జిల్లా కుటుంబసభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం హక్కులు ఉన్నాయని, ఎవరిష్టం వచ్చిన మతంలో స్వేచ్ఛగా ఉండవచ్చునన్నారు. క్రైస్తవులపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని, వాటిని మనమందరం కలిసి తిప్పి కొట్టాలన్నారు. రానున్న రోజుల్లో క్రైస్తవులపై ప్రమాదకర సంఘటనలు జరిగే అవకాశం ఉన్నందునా ఇప్పటినుండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా టీసీసీ అనుసరించే విధానాల గురించి ఆయన క్లుప్తంగా వివరించారు. తొలుత తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ 2023 నూతన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ రమేష్ బాబు, కన్వీనర్ నిరీక్షణ రావు, ఉపాధ్యక్షులు ఆనందరావు, జాయింట్ సెక్రెటరీ ఏసు పాదం, జార్జి ముల్లర్, జిల్లా అధ్యక్షులు మధు, వివిధ మండలాల టిసిసి ప్రతినిధులు, పాస్టర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త వాడకం పై పాఠశాలలో అవగాహన



జన్నారం, జనవరి 23, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల ప్రకారం మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లోని పాఠశాలలో పొడి చెత్త, తడి చెత్త వాడకం, గురించి మంగళవారం ఎంఈఓ విజయ్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లలే దేశానికి గర్వకారణని ఆడపిల్ల దినోత్సవం సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. మండలంలో ఉన్న పాఠశాలలో తడి పొడి చెత్త వలన పునర్వినియోగ, వాటివలన ఎరువు తయారీ విధానంపై పాఠశాలలను విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులు చదువుతోపాటు అటలా పోటీలలో రాణించాలని జన్నారం ఉపసర్పంచ్ జంగం రవి అన్నారు. ఐటిఐ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు వివిధ రకాల పోటీలకు సంబంధించిన సామాగ్రిని ఆయన అందజేశారు. ఈ ఐటిఐ కళాశాలలో సామాగ్రిని అందజేసి సమయంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్, సర్పంచ్ జగ్గు భూమేష్, జూనియర్ అసిస్టెంట్ రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్, ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల ప్రజాప్రతినిధులు, వార్డు మెంబర్లు, అధికారులు, పాల్గొన్నారు

## షాబాద్ మండలో కల్యాణలక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య





ప్రజాపాలన షాబాద్ :-షాబాద్ మండల్ ఎంపీడీవో ఆఫీస్ లో కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ షాబాద్ మండలంలో 21 మందికి 21,2,436 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులు 12 సీఎంఆర్ఎఫ్ 5,31,500 విలువగల చెక్కులను అందజేశామని అన్నారు ముఖ్యమంత్రి కెసిఆర్ పేద ప్రజలను ఆదుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రవేశపెట్టడం జరిగింది అదేవిదంగా రైతు బందు రైతు భీమా వితంతు పింఛన్లు ఆసరా పింఛన్లు వికలాంగుల పింఛన్లు ఇలా చెప్పుకుంటూ పోతే పేద మధ్యతరగతి ప్రజలను ఆదుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు.లిఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య ఎంపీపీ కోట్ల ప్రశాంతి మహేందర్ రెడ్డి ఎమ్మార్వో సైదులు మాజీ ఎంపీపీ జడల లక్ష్మి మార్కెట్ కమిటీ చెర్మన్ నర్సింగ్ రావ్ వైస్ చైర్మన్ మధుర్ మల్లేష్ పిఏసిఎస్ చైర్మన్ చెల్ల శేఖర్ రెడ్డి రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు కె ప్రభాకర్ రెడ్డి సీనియర్ నాయకులు మన్మరి పాండురంగరావ్ ఆరిఫ్ సంకెపల్లిగూడ సర్పంచ్ దర్శన్ షాబాద్ మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రుద్రారం సర్పంచ్ సతీష్ యాస మల్లారెడ్డి సర్దార్నగర్ సర్పంచ్ స్వరూప నర్సింలు మధుసూదన్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## తంగళ్లపల్లి గ్రామంలో ఘనంగా జరిగిన జాతీయ బాలికల దినోత్సవం





ప్రజాపాలన కొందుర్గు :కొందుర్గు మండల్ తంగెళ్లపల్లి గ్రామంలో అంగన్వాడీ అధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాల్లో ముఖ్య అతిధిగా విచ్చేసిన కొందుర్గ్ జడ్పీటిసీ తనయుఉడు రామకృష్ణ మాట్లడుతూ బాల్య దశ నుండే ఆడపిల్లలను అన్ని విషయాలలో ప్రోత్సహించి వారి బంగారు భవిశ్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చింది ఆడపిల్ల పుడితే 13000 వేల రూపాయలు ఇస్తూ ఆ తల్లి పెద్దదైతే మేనమామ లాగా కల్యాణలక్ష్మి ఇస్తున్న ఏకాయక రాష్ట్రము తెలంగాణ .షీ టీమ్స్ ఇలా అనేక కార్యక్రమలు చేస్తూ ఆడబిడ్డ హక్కులు , సంరక్షణ , అభివృద్ధి వైపు నడిపేలా కేసీఆర్ పథకాలు ఉన్నాయి ఆడపిల్లను రక్షిద్దాం , చదివిద్దాం ఎదగనిద్దాం అని తెలియచేసారు .ఆడబిడ్డల తండ్రిగా ఈ కార్యక్రమానికి రావటం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు కార్యక్రమంలో చిన్నారులకు జడ్పీటిసీ తనయుఉడు రామకృష్ణ సర్పంచి బలరాజ్ డిప్యూటి సర్పంచి నర్సింలు గౌడ్ బుక్స్ పాడ్స్ అందజేశారు కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడుత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కొందుర్గు మండల వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్



ప్రజాపాలన కొందుర్గ్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చి కంటి పరీక్షలు చేసుకోవాలని వివిధ వార్డులలో ఇంటిటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.కొందుర్గ్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని 18 సం. నుండి 60 సం వరకు గ్రామస్తులు ఎవరైనా,ఇక్కడ కంటి పరీక్షలు చేయించుకోవచ్చు. కంటి సమస్యలు ఉన్నవారికి అవసరమైన మందులు గాని,కళ్ళద్దాలు గాని,శస్త్ర చికిత్స ఉచితంగా ప్రభుత్వం చేయిస్తుంది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేఖ,ఎంపీటీసీ మానయ్య, వార్డు సభ్యులు పవన్,నిరంజన్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ నియామకం



శంకరపట్నం జనవరి 22 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం ధర్మారం గ్రామంలో ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు గొట్టే అర్జున్ ఆధ్వర్యంలో ధర్మారం గ్రామ శాఖను నియమించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షుడిగా దేవునూరి అశోక్, గౌరవా అద్యక్షుడిగా బూర్తుల సదయ్య, ఉపాద్యక్షుడు బూర్తుల రాజు, తాళ్లపెల్లి కిరణ్, ప్రదానకార్యదర్శిగా దేవునూరి అనిల్, కార్యదర్శులుగా తాళ్లపెల్లి వినయ్, రెడ్డి కుమార్, కోశాదికారిగా ఎల్కపల్లి కార్తీక్, సంయుక్త కార్యదర్శులుగా గాజుల కొండల్, నునే మహేందర్, ప్రచారకార్యదర్శులుగా దేవునూరి ప్రశాంత్, గాజుల హరీష్ , కార్యవర్గసభలుగా దేవునూరి అనిల్, సాయితేజ, సిద్దూ, నవీన్, టింకూ, బర్తులా త్రిలక్షిత్, జంగం రాజేందర్, కొంకటి అశోక్, తాళ్లపెల్లి అశోక్, సలహదారులుగ దేవునూరి కొమురయ్య, ఎల్కపల్లి సుధీర్ ని నియమిస్తున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి దేవునూరి కుమారస్వామి ప్రకటించాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గరిగే ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఈ సంఘం దేశంలోని 24 రాష్ట్రాల్లో విస్తరించి ఉందని, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యతకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూర్తుల సదానందం, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అంబాలపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సముద్రాల సదానందం, గ్రామయువకులు పాల్గొన్నారు.

# వసంత పంచమికి సర్వం సిద్ధం

హైదరాబాద్, జనవరి 24, :ఈ ఏడాది (2023) వసంత పంచమి జనవరి 26 గురువారం వచ్చింది. ఈ రోజునే బాసరలో వ్యాసమహర్షి ఇసుకతో అమ్మవారిని ప్రతిష్టించాడని చెబుతారు. ఈ శ్రీ పంచమి రోజు విద్యాభ్యాసం చేస్తే వారు ఉన్నత విద్యావంతులు అవుతారని విశ్వాసం. అందుకే చాలామంది తల్లిదండ్రులు వసంతపంచమి రోజు బాసరలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తారు. సరస్వతి ఆరాధన వల్ల వాక్సుద్ధి కలుగుతుంది. అమ్మ కరుణతో సద్బుద్ధిని పొందుతారు. ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే శారదాదేవి. అందుకే ఈ దేవిని శివానుజ అని పిలుస్తారు. శరన్నవరాత్రులల్లో మూలా నక్షత్రం రోజున సరస్వతీ రూపంలో దుర్గాదేవిని ఆరాధించినప్పటికీ మాఘమాసంలో వచ్చే గుప్త నవరాత్రుల్లో పంచమి తిథిరోజు సరస్వతీదేవికి ప్రత్యేక ఆరాధనలు విశేష పూజలు చేస్తారు.సరః అంటే కాంతి..కాంతినిచ్చేది కనుక సరస్వతి అయింది. అజ్ఞాన తిమిరాంధకారాన్ని దూరం చేసి విజ్ఞాన కాంతికిరణ పుంజాన్ని వెదజల్లే దేవత సరస్వతీ. తెల్లని పద్మంలో ఆసీనురాలై వీణ, పుస్తకం, జపమాల, అభయ ముద్రలను ధరించి ఉంటుంది. అహింసామూర్తి కనుకే ఈ తల్లి చేతిలో ఆయుధాలు ఉండవు. జ్ఞానకాంతిని పొందినవారికి ఆయుధాలతో అవసరం ఏముంటుంది. ఈ తల్లి కొలువైన బాసరలో..వసంతపంచమి వేడుకలు మరింత ప్రత్యేకం..బ్రహ్మాండ పురాణంలో బాసర స్థల మహత్యం ప్రస్తావనకు వస్తుంది. అందులో ప్రముఖంగా వినిపించే కథ వ్యాసుడిది. కురుక్షేత్ర సంగ్రామంతో మనసు చలించిపోయిన వ్యాసుడు ప్రశాంతంగా తపస్సుని ఆచరించేందుకు గోదావరీ తీరంలో మధ్య భాగమైన బాసరకు చేరుకున్నాడట. ఇక్కడి గోదావరిలో స్నానమాచరిస్తుండగా వ్యాసులవారికి సరస్వతి సాక్షాత్కరించి ఇసుకతో తన విగ్రహాన్ని రూపొందించమని చెప్పిందట. అమ్మవారి ఆజ్ఞ మేరకు వ్యాసుడు నిత్యం పిడికెడు ఇసుకను తీసుకుని నిదానంగా ఓ విగ్రహాన్ని రూపొందించాడు. అదే ఇప్పుడు కనిపించే మూలవిరాట్టు అని చెబుతారు.

## టేకులపల్లి, బైరంపల్లి గ్రామాలలో బూతు కమిటీల ఏర్పాటు






ప్రజాపాలన కొందుర్గు ::కొందుర్గు మండల పరిధి లోని టేకుల పల్లి, బైరంపల్లి గ్రామాలలో బూతు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది అని కొందుర్గు మండల అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి అన్నారు.. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టేకులపల్లిలో ప్రస్తుతం ఉన్న ఓటర్ లిస్ట్ ప్రకారం 100 ఓట్లకు ఇద్దరు చొప్పున 18 మందిని బాధ్యులుగా వేసి వారిపైన ఇంచార్జులుగా వెలువర్తి మోహన్ రెడ్డి, చెన్నా రెడ్డిలను ఎన్నుకోవడం జరిగింది అలాగె బైరంపల్లి బూతు కమిటీల లో 100 ఓట్లకు ఇద్దరు ముఖ్య వ్యక్తులను బాధ్యులుగా 14 మందిని వేస్తూ బూతు ఇంఛార్జిలుగా నాగులపల్లి నర్సింహులు , పేద్దింటి నర్సింలు, ఎన్నుకోవడం జరిగింది అని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతీ కార్య కర్త నిరంతరం పని చేసి . మరో సారి కెసిఆర్ ను ముఖ్య మంత్రిగా అంజయ్య యాదవ్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకు%శీ%టెనే మన నియోజకవర్గ%శీ% అభివృద్ధి చెందుతుంది అన్నారు.. ఇతర పార్టీల ఊక దంపుడు మాటలకు ఎవ్వరూ మోస పోవద్దు అన్నారు.. పార్టీకి పనిచేసే కార్య కర్తలకు సముచిత స్థానం ఉంటుంది అన్నారు.... ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,జడ్పీటీసీ కుమారుడు ఎదిర రామకృష్ణా,ఎంపీపీ కుమారుడు పోతు రాజ్ గోపాల్, టేకుల పల్లి సర్పంచ్ వెలివర్తి పవిత్ర మోహన్ రెడ్డి, బైరంపల్లి సర్పంచ్ ఎర్రోళ్ల ఆంజనేయులు, ఉత్తరాసుపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు రామయ్య, టేకులపల్లి ఉప సర్పంచ్ బి. రాజు, మీది గడ్డ జంగయ్య, బుడ్డ నర్సింహులు, కిషోర్ కుమార్, రాజయ్య, చంద్రయ్య, రమేష్, చిన్న బోకే సిద్దు, ప్రవీణ్, నర్సింహులు, కృష్ణ, బాల రాజు, గౌస్ పాష, నర్సింహులు, జంగయ్య, నాగుల పల్లి రాములు, బోడ జంగయ్య,పి నర్సింహులు, గడ్డ మీది అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు భద్రతా కల్పించాలి



మంచిర్యాల టౌన్, జనవరి 24, ప్రజాపాలన : బాలికలకు మరింత భద్రత కల్పించాలని, సమాజం బాలికలపై వివక్ష చూపకూడదని సెంటర్ ఫర్ లీగల్ ఎయిడ్ అండ్ సోషల్ అవేర్నెస్(క్లాస్) డైరెక్టర్ అడ్వకేట్ మోతె రాజలింగు అన్నారు. మంగళవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ ఏరియాలో బాలికల దినోత్సవం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, కమ్యూనిటీ సంఘాలు బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల్ని గుర్తించి వారి హక్కులను నెరవేర్చే దిశగా వారిని శక్తివంతం చేయడంపై దృష్టి సారించాలని, బాలికలకు మెరుగైన ఆరోగ్య సేవలు విద్యలో సమాన అవకాశాలు లింగ ఆధారిత వివక్ష బాలికలపై హింస లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా బాలికల దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు నందిపాటి రాజు, మునీర్, మాతంగి రాజయ్య గండి రమేష్, బత్తిని రాజు,ఆవుల శ్రీను, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ: వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 24 జనవరి ప్రజా పాలన : వికారాబాద్ జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ద్వారా రూపొందించబడిన 2023 సంవత్సరపు క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ నిఖిల ఆవిష్కరించినారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా టీజీవో అసోసియేషన్ ప్రెసిడెంట్ కోటాజితో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి విజయ కుమారి, అసోసియేట్ ప్రెసిడెంట్ దీప, జనరల్ సెక్రెటరీ మల్లేశం, ట్రెజరర్ రామ్ రెడ్డి తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఆ మాస్టర్స్ తో బిగ్ మహేష్ యాక్షన్ ఎపిసోడ్



సూపర్ స్టార్ మహేష్ బాబు స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న ఎస్ఎస్ఎంబీ 28 సినిమా గురించి అందరికీ తెలిసిందే. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై రాధాకృష్ణ అలియాస్ చినబాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా గతేడాదిలోనే స్టార్ అయింది. ఓ షెడ్యూల్ కు సంబంధించిన చిత్రీకరణ పూర్తవగా.. సెకండ్ షెడ్యూల్ కూడా ప్రారంభం అయింది. అయితే మహేశ్ బాబు వ్యక్తిగత కారణాల వల్ల సెకండ్ షెడ్యూల్ షూటింగ్ కి కొంత గ్యాప్ వచ్చింది. జనవరి 18వ తేదీన ఈ సినిమాకు సంబంధించిన కొత్త షెడ్యూల్ ను ప్రారంబించారు. ఈ సినిమాలో పూజా హెగ్డేతో పాటు శ్రీలీల కూడా హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇందులో వీరు ఇద్దరికీ సమాన ప్రాధాన్యత ఉందని ఇటీవలే డైరెక్టర్ కూడా తెలిపారు. మహేష్ బాబు హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 11వ తేదీన రిలీజ్ చేసేందుకు నిర్మాతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే సినిమాకు సంబంధించిన షూటింగ్ ఇతర పనులను చకచకా పూర్తి చేసుకునే పనిలో పడ్డారు. ఈ సినిమాలో భారీ యాక్షన్ ఫైట్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లు కొరియా గ్రాఫ్ చేస్తున్న ఫైట్ సీన్స్ వచ్చే నెల మొదటి వారంతో పూర్తి కాబోతున్నట్లు సమాచారం.

## పిల్లలతో చిల్ అవుతున్న సింగర్ సునీత..!



సింగర్ సునీత.. ఈ పేరు వినగానే మనకు ఆమె తీయటి గొంతుతో పాటు ఆమె అందమైన మోహం మదిలో నిలుస్తుంది. 44 ఏళ్ల వయసులోనూ చాలా అందంగా కనిపిస్తూ అందరినీ మెస్మరైజ్ చేస్తుంది. కేవలం గాయనిగానే కాకుండా డబ్బింగ్ ఆర్టిస్ట్ గా కూడా మంచి పేరు సంపాదించింది సునీత. 15 ఏళ్ల వయసులోనే గాయనిగా సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈమె... గులాబీ ఎగిరే పావురమా చిత్రాలతో మంచి పేరు తెచ్చుకుంది. ఆ తర్వాత గాత్రదానం చేస్తూ.. దాదాపు 500 సినిమాలకు డబ్బింగ్ చెప్పింది. కెరియర్ పరంగా పాటలు డబ్బింగ్ తో దూసుకెళ్తున్న సునీత.. పర్సనల్ లైఫ్ లో చాలా కష్టాలు అనుభవించింది. సింగిల్ పేరెంట్ గా ఇద్దరు పిల్లలను పెంచి పెద్ద చేసింది. చాలా మెచ్యూర్డ్ గా ఆలోచించే ఆమె పిల్లలు ( ఆకాశ్ శ్రేయలు).. రెండేళ్ల క్రితం సునీతకు దగ్గరుండి పెళ్లి చేశారు. ప్రముఖ వ్యాపారవేత్త అయిన మ్యాంగో మీడియా గ్రూప్ అధినేత రామ్ వీరపనేనినితో నిశ్చితార్థం చేసుకొని సునీత అందరికీ షాక్ ఇచ్చింది. ఆ తర్వాత పిల్లలు పెద్దల సమక్షంలో సంప్రదాయ పద్ధతిలో పెళ్లి చేసుకొని ప్రస్తుతం చాలా సంతోషంగా గడుపుతోంది. అయితే తనకు సంబంధించిన ప్రతీ విషయాన్ని సునీత.. సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. తన పెళ్లి విషయంతో పాటు వెకేషన్స్ కెరియర్ పిల్లలు.. ఇలా ప్రతీ విషయాన్ని ఫ్యాన్స్ తో పంచుకుంది. కానీ కొందరు.. రామ్ తో పెళ్లయ్యాక ఆమెని విపరీతంగా ట్రోల్ చేశారు. వాటిపై కూడా పద్ధతిగా స్పందిస్తూనే గట్టిగా వార్నింగ్ ఇచ్చింది సునీత. తాజాగా తన పిల్లలతో కలిసి ఉన్న ఫొటోల ను సునీత ఇన్ స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ముందు తాను కళ్లు మూసుకొని నవ్వుతూ నిల్చొని ఉండగా.. వెనకాల ఆకాశ్.. తన చెల్లి తల పట్టుకొని ఉన్నాడు. ఈ ఫొటోని చూస్తేనే వారు ఎంతగా ఎంజాయ్ చేస్తున్నారో తెలిసిపోతుంది. సునీతకు తన ఇద్దరు పిల్లలే బలం బలహీనత అని చాలా సార్లు చెప్పింది. వారు లేకుండా తన జీవితాన్ని అస్సలు ఊహించుకోలేనని వివరించింది. ఈ ఫొటోలు చూసిన నెటిజెన్లు క్యూట్ ఫ్యామిలీ అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇలాగే పది కాలాల పాటు సంతోషంగా ఉండమంటూ మరికొంత మంది చెబుతున్నారు.

## హరీశ్ శంకర్ స్పీచ్ పై భిన్నాభిప్రాయాలు



టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది మోస్ట్ ట్యాలెంటెడ్ డైరెక్టర్ హరీశ్ శంకర్. కమర్షియల్ డైరెక్టర్గా మంచి పేరుంది. మొదటి సినిమా రవితేజతో షాక్ మూవీ తీశాడు. అందులో కథ రవితేజ నటన బాగుందని విమర్శకుల నుండి ప్రశంసలు దక్కినప్పటికీ ఆ సినిమా అంతగా ఆడలేదు. తర్వాత మళ్లీ రవితేజతోనే తీసిన మిరపకాయ్ తో బ్లాక్ బాస్టర్ హిట్ కొట్టాడు హరీశ్ శంకర్. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ తో తీసిన గబ్బర్ సింగ్ సూపర్ డూపర్ హిట్టుగా నిలిచింది. ఈ ఒక్క సినిమాతో హరీశ్ శంకర్ కు పెద్ద పేరు వచ్చింది. ఆ తర్వాత అల్లు అర్జున్ తో డీజే వరుణ్ తేజ్ తో గద్దల కొండ గణేష్ సినిమాలు తీసి మోస్తరు హిట్ కొట్టాడు. వరుణ్ తో సినిమా అప్పట్లో ఎప్పుడో 2019లో రిలీజైంది. అప్పటి నుండి హరీశ్ శంకర్ మూవీ ఏదీ పట్టాలెక్కలేదు. పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ అనే సినిమా తీస్తున్నాడు. కానీ అదింకా ప్రీ ప్రొడక్షన్ వద్దే ఉంది. ఈ మధ్యలో ఏ సినిమాలు లేక ప్రీ రిలీజ్ ఫంక్షన్లు సక్సెస్ మీట్లకు పర్మినెంట్ గెస్టుగా మారిపోయాడని నెటిజన్లు విమర్శలు చేస్తున్నారు. తాజాగా వీర సింహారెడ్డి సక్సెస్ మీట్ లోనూ హరీశ్ శంకర్ పాల్గొన్నాడు. అయితే ఈ ఈవెంట్స్ లో మాట్లాడుతూ హరీశ్ శంకర్ అవకాశాల కోసం రిక్వెస్టులు చేస్తున్నాడు. ఇప్పుడు తాజాగా వీరసింహారెడ్డి సక్సెస్ మీట్ లోనూ అదే సీన్ రిపీట్ చేశాడు హరీశ్ శంకర్. బాలకృష్ణ గురించి మాట్లాడుతూ.. తనకు అవకాశం వస్తే బాలయ్య బాబును డైరెక్ట్ చేయాలని ఉందని చెప్పాడు. ఇప్పుడు హరీశ్ శంకర్ చేసిన కామెంట్లపై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు.

## ప్రభాస్ హృతిక్ కాంబో.. ఇది మ్యాటర్!



టాలీవుడ్ లో కాని.. బాలీవుడ్ లో కాని అనేకమంది హీరోలు తమ స్థాయికి తగిన సినిమాలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నారు. కానీ బాలీవుడ్ లో ఆరడుగుల అందగాడు ఎవరబ్బా అనగానే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చే పేరు హృతిక్ రోషన్. అదే విధంగా తెలుగు విషయానికి వస్తే అందరికీ ముందుగా గుర్తొచ్చే పేరు ప్రభాస్. వీరిద్దరూ కలిసి ఒక సినిమా చేస్తే ఎలా ఉంటుంది. బొమ్మ బ్లాక్ బస్టర్. అవును వీరిద్దరి కాంబినేషన్లో ఒక సినిమా చేయడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఇటీవలే మైత్రి మూవీ మేకర్ సంస్థ ఒకపక్క వాల్తేరు వీరయ్య మరోపక్క వీరసింహారెడ్డి సినిమాలతో మంచి బ్లాక్ బస్టర్ ఫలితాలను అందుకుని భారీ వసూళ్ల రాబడుతోంది. ఇక మైత్రి మూవీ మేకర్ సంస్థ సిద్ధార్థ ఆనంద్ ని ప్రభాస్ తో ఒక సినిమా చేయమని కోరినట్లుగా తెలుస్తోంది. దానికి కూడా ఆయన అంగీకరించడంతో ఇప్పటికే అడ్వాన్స్ కూడా ఇచ్చినట్లుగా తెలుస్తోంది. సిద్ధార్థ ఆనంద్ పఠాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. షారుక్ ఖాన్ దీపికా పడుకొనే జాన్ అబ్రహం వంటి వాళ్ళు కీలకపాత్రలో నటిస్తున్న ఈ సినిమా రేపు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కచ్చితంగా ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ హిట్ సాధిస్తుందని అందరూ ఆశిస్తున్నారు. తర్వాత సిద్ధార్థ ఆనంద్ హృతిక్ రోషన్ తో ఫైటర్ అనే సినిమా చేస్తున్నాడు. వీరిద్దరి కాంబినేషన్లో ఇప్పటికే బ్యాంగ్ బ్యాంగ్ వార్ వంటి సినిమాలు చేయడంతో వారిద్దరి మధ్య మంచి రాపో ఉంది. ఇక హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతున్న సినిమాలో ప్రభాస్ ను ఒక అతిథి పాత్ర కోసం తీసుకోవాలని వీరి భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. దానికి ప్రభాస్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనే ప్రచారం అయితే జరుగుతోంది. ఒకరకంగా ఇలాంటి ఇద్దరు స్టార్ హీరోలు ఒక సినిమాలో కనిపిస్తే ఆ సినిమా యొక్క బ్లాక్ బస్టర్ హిట్ కావడం ఖాయమని అంచనాలు వెలువడుతున్నాయి. మరి చూడాలి ఇది ఎంతవరకు నిజమవుతుందో అసలు ఈ ప్రచారం నిజమేనో కాదు.

## చిరు ఛాన్సిచ్చాడు.. బాబి అదరగొట్టాడు!



ఏ స్టార్ ని ఎలా చూపించాలో.. తనకు ఎలాంటి కథ సూటవుతుందో ఆ నాడిని కరెక్ట్ గా పట్టినప్పుడే ఏ డైరెక్టర్ అయినా సక్సెస్ ని సొంతం చేసుకుంటాడు. హీరో ఇచ్చిన ఛాన్స్ సక్రమంఆ సద్వినియోగం చేసుకుంటాడు. అలా కాకుండా క్యారెక్టర్ ని మాత్రమే కొత్తగా డిజైన్ చేసిన కథ విషయంలో నేలవిడిచి సాము చేస్తే అది మొదటికే మోసం అవుతుంది. ఇచ్చిన అవకాశం బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. మెగాస్టార్ చిరంజీవి విషయంలోనూ ఇదే జరిగింది. చిరుని పక్కా మాసీవ్ క్యారెక్ట్ లో చూపిస్తూ చేసిన సినిమాలు కొన్ని ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయాయి. చిరు మాస్ లుక్ డ్యాన్సింగ్ మూవ్ మెంట్స్ డిఫరెంట్ మేకోవర్ తో అదరగొట్టినా పెద్దగా ఫలితం లేకుండా పోయింది. ఇందుకు జస్ట్ ఎగ్జాంపుల్ గా నిలిచిన సినిమాలు ముఠామేస్త్రీ అందరివాడు. చిరుని చాలా ఏళ్ల తరువాత పక్కా మాసీవ్ క్యారెక్టర్ లో ఏ.కోదండరామిరెడ్డి రూపొందించిన ముఠామేస్త్రీ క్యారెక్టర్ పేలినా సినిమా అంతగా పేలని విషయం తెలిసిందే. ఆ తరువాత అదే తరహా మేకోవర్ ని నమ్ముకుని శ్రీను వైట్ల చేసిన మూవీ అందరివాడు ఈ మూవీలోని గోవిందు క్యారెక్టర్ లో చిరు చించేశాడు. మేకోవర్ డైలాగ్ డెలివరీ మ్యానెరిజమ్స్ .. సాంగ్స్ తో ఓ రేంజ్ లో రచ్చ చేశాడు. క్యారెక్టర్ హిట్ అయిందే కానీ చిరు ఊహించిన సక్సెస్ మాత్రం దక్కలేదు. దీంతో అందరి వాడు కాస్తా కొందరి వాడుగానే మిగిలిపోయాడు. మళ్లీ ఇన్నాళ్లకు ఆయా సినిమాల్లోని వింటేజ్ చిరుని గుర్తు చేస్తూ దర్శకుడు బాబి చేసిన మూవీ వాల్తేరు వీరయ్య. ఇందులో చిరు క్యారెక్టర్ ని డిజైన్ చేసిన తీరు ముఠా మేస్త్రీ అందరివాడు సినిమాలని గుర్తు చేసేలా వుంది. అయితే ఆ రెండు సినిమాల్లో మిస్సయిన అంశాలని మరింత బలంగా జోడించి దర్శకుడు బాబి వాల్తేరు వీరయ్యని రూపొందించడంతో సంక్రాంతి బరిలో నిలిచిన ఈ మూవీ సంక్రాంతి విజేతగా జేజేలు అందుకుంటోంది.

## ఉపేంద్ర పాన్ ఇండియా 'కబ్జా' రెడీ.. సాధ్యమేనా?




విలక్షణ నటుడు కన్నడ మెగా సూపర్ స్టార్ ఉపేంద్ర హీరోగా వస్తున్న మూవీ కబ్జా. కన్నడతో పాటు దక్షిణాది భాషల్లో చాలా మందికి ఉపేంద్ర సుపరిచితమే. ఇప్పటికీ ఎంతో మంది హీరోలు చేయడానికి భయపడే చాలా పాత్రలను ఉపేంద్ర ఆనాడే చేసేశాడు. అలా విలక్షణ నటుడిగా గుర్తింపు సంపాదించుకున్నాడు. అయితే ఉపేంద్ర హీరోగా కనిపించి చాలా రోజులే అయింది. అతిథి పాత్రల్లో పలు సినిమాల్లో కనిపిస్తున్నప్పటికీ ఆయన నుండి ఫుల్ లెంత్ పాత్ర చేయక ఆయన అభిమానులు నిరాశతో ఉన్నారు. ఇప్పుడు పీరియాడిక్ మూవీ కబ్జాతో హీరోగా కనిపించనున్నాడు ఉపేంద్ర. ఎంటీబీ నాగరాజ్ సమర్పణలో శ్రీ సిద్దేశ్వర ఎంటర్ ప్రైజెస్ బ్యానర్ పై ఆర్. చంద్రు దర్శకత్వం వహిస్తున్న కబ్జా మూవీ రిలీజ్ డేట్ ను చిత్ర యూనిట్ తాజాగా ప్రకటించింది. కన్నడ సూపర్ స్టార్ పునీత్ రాజ్ కుమార్ జయంతి సందర్భంగా ఆరోజే ఉపేంద్ర సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని చిత్ర బృందం ప్రకటించింది. ఈ సినిమాలో పునీత్ రాజ్ కుమార్ అన్నయ్య శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాగే కిచ్చా సుదీప్ మరో కీలక పాత్రలో కనిపించనున్నారు. కన్నడ హిందీ తమిళ్ తెలుగు మలయాళం భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. ఇప్పటికే విడుదల చేసిన కబ్జా టీజర్ ను ప్రేక్షకులను విశేషంగా అలరించింది. కబ్జా పీరియాడిక్ మూవీగా తెరకెక్కింది. 1947 నుండి 1984 టైమ్ లో సినిమా రన్ అవుతుంది. స్వాతంత్రంయ కోసం పోరాడిన యోధుడి కొడుకు మాఫియా డాన్ గా ఎలా మారాడు ఎందుకు ఆ దారిలోకి వెళ్లారు ఆ తర్వాత అతను ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాడనేదే సినిమా కథ. ఉపేంద్ర సినిమాలు అంటేనే విలక్షణంగా ఉంటాయి. కథ కథనం కొత్తగా ఉంటుంది. హీరో క్యారెక్టరైజేషన్ డిఫరెంట్ గా ఉంటుంది. చాలా రోజుల తర్వాత ఉపేంద్ర మూవీ వస్తుండటంతో ఆయన అభిమానులతో పాటు సినీ ప్రేక్షకుల్లో అంచనాలు పెరిగిపోయాయి. మరి ఉపేంద్ర కబ్జా ఎలా ఉండనుంది ఏ రేంజ్ లో కలెక్షన్లు వసూలు చేయనుందో తెలియాలంటే మార్చి 17 వరకు ఆగాల్సిందే.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989